జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 23 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 168 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:37 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

**బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన**

**ఓటు సవరణకు గడువు పెంచాలని ఈసీకి సుప్రీం ఆదేశం**

న్యూఢిల్లీ,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం

మిగతా1 2లో..

## బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం

- నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు చేయండి
- వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు

మిగతా 2లో..

# స్టే విధించలేం..

## హైకోర్టులో కేసీఆర్, హరీష్‌లకు చుక్కెదురు

**పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ**

**అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం**

**హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం**

**విచారణ నాలుగు వారాలకు వాయిదా**



హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా

మిగతా 2లో..




# జటిలమైన బ్రతుకులు..

## జీవి"(జీ)తం" లేని జర్నలిజం..?

**దిశ మారుతున్న.... దశ మారని బతుకులు**

- సోషల్ మీడియాతో చిత్తవుతున్న జర్నలిజం
- పుట్టగొడుగుల్లా పెరుగుతున్న యూట్యూబ్ ఛానెల్లు, వెబ్ న్యూస్‌లు
- టార్గెట్ల పేరిట వేధిస్తున్న యాజమాన్యాలు



టేకుల సాగర్ - హుజురాబాద్, ప్రజాజ్యోతి:

సమాజం కోసం శ్రమిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల జీవితం విరుద్ధాల సమాహారం. వారు ప్రాణాలను సైతం పణంగా పెట్టి అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నారు. కానీ ఆ సాహసాలకు ప్రతిఫలంగా లభించేది ఆకలి, అప్పులు, అస్థిరత మాత్రమే. సమాజాన్ని మార్చే కలం, మనుగడ కోసం కష్టపడుతోంది. "కోటి విద్యలు కూటికోసం" అనే సామెతను తలదన్నేలా, చదువుకున్నా, శ్రమించినా జర్నలిస్టుల వద్ద తగిన గుర్తింపు లేదు. రాజకీయ నాయకులను అందలమెక్కించే కలం, తన స్వంత గూటి కోసం మాత్రం పోరాడుతుంది. సమాజానికి మంచి చేయాలని, ప్రజా సమస్యలను తమ భుజాలపై ఎత్తుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరితపించే జర్నలిస్టులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు.

12 లో

## అవినీతి వ్యతిరేక పోరాటం

# ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా?**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

పాట్నా,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ

మిగతా 2లో..



## సీఎస్ఆర్ నిధులతో మండలానికో

# అంబులెన్స్

- తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ
- యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగ పత్రాలు
- ప్రజాభవన్ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి




హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు-కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్ లో 320 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే..

మిగతా 2లో..

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

**బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ**

**కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం**

హైదరాబాద్, ఆగస్ట్22(ప్రజాజ్యోతి): తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది.

మిగతా 12లో..



## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

**దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు**

**బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ**

హైదరాబాద్, ఆగస్ట్22(ప్రజాజ్యోతి): నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు

మిగతా 12లో..

## లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

- పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివిపెట్టాడు
- ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది
- కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక



హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు.

మిగతా 12లో..



## సీపీఐ కార్యదర్శిగా కూనంనేని

**వరుసగా రెండోసారి ఎన్నిక**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఎన్నికయ్యారు. గాజులరామారంలో జరిగిన సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆయన పేరును పార్టీ సీనియర్ నేత పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించగా.. మరో నేత శంకర్ బలపరిచారు.

మిగతా 12లో..

## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

**1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో

మిగతా 12లో..

## యూరియా కొరత పేరిట చెప్పల రాజకీయం

- కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు
- కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం
- మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

సిద్ధిపేట,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు.

మిగతా 2లో..



# సంపాదకీయం

## ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జగన్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళు ..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.

## యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు– కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

## సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్



మొదటిపేజీ తరువాయి..

ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉ ండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేస్తున్నట్లు– చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉ త్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు– ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు– చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు– చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

మొదటిపేజీ తరువాయి..

కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ పక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ పక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

## స్టే విధించలేం..

మొదటిపేజీ తరువాయి..

మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శు క్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు–ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.



## బహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం

మొదటిపేజీ తరువాయి..

వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు–చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు–చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు– చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటు–వంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది.ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీలో అవి ఎక్కడా కనిపించ డానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి. అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.

## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

మొదటిపేజీ తరువాయి..

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు.

బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం.

అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ–పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.



# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

### భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి.. కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం

హైదరాబాద్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి): ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు–అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷–లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ–ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం–చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉ గ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు–ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉ ధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు– ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు– విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ–ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవుతుం డటంతో దిగువన ఉన్న నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷–లో వస్తుండగా.. 26 గేట్లు–ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



## అనారోగ్యంతో మరణించిన ఎస్ఐ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

**– పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాము**

**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**



**మంచిర్యాల, 22, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎం.వెంకట్ రెడ్డి, ఎఎస్ఐ అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలతకు భద్రత ఎక్స్‌గ్రేషియా 8 లక్షల చెక్ ను శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయం లో వారికి అందజేశారు. ఈ సందర్భంగా మరణించి ఎఎస్ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతుల ను సీపీ అడిగి తెలుసు కోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలిపారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం లు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరన్నిప్రారంబించినా సబ్ కలెక్టరు

**బెల్లంపల్లి ఆగస్టు 22(ప్రజాజ్యోతి) :** బ్రహ్మా కుమారి ఇశ్వరయ్యా విశ్వవిద్యాలయమ్ మరియో రెడ్ క్రాస్ సొసైటీ అద్వారయమ్ లో నేడు బెల్లంపల్లిలో రక్తదాన శిబిరాని నిర్వహించారు ఇ కార్యక్రమఁణ్ని సబ్ కలెక్టర్ సాయి మనోజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాజ యోగిని ధాధీ ప్రకాష్ మణి జీ జయంతి ని పురస్కరించుకోని ఇ కార్యక్రమఁణ్ని యెర్పాటు చెసారు ఈ కార్యక్రమములో ప్రజలు పెద్ద యెత్తున పాల్గొన్నారు

## మంచిర్యాల గోదావరినది సిమెంట్ రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి

**మంచిర్యాల, 22, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల గోదావరినది సిమెంట్ రోడ్డుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మంచిర్యాల పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పట్టణంలో పలుచోట్ల సిమెంట్‌తో నిర్మాణం చేసిన రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. గుంతలు పడి నీరు నిలిచిపోవడం ఒక విషయం కాగా, దెబ్బతిన్న రోడ్ల పొడవున దారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలు సాగించాలంటే ప్రజలు వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. పట్టణంలోని రాంనగర్ ఓవర్ బ్రిడ్జి నుంచి గోదావరి నది దాకా నిర్మించిన సిమెంట్ రోడ్డు కు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షాలకు కొన్నిచోట్ల నిలిచిన నీటి కారణంగా అలాగే సిమెంట్ రోడ్డు మధ్యలో పగుళ్లు తేలిన గుంటల్లో కార్లలో, ఆటోలలో, ఇతర ద్విచక్ర వాహనాల్లో ప్రజలు, ప్రజలతో పాటు ఇతర ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తూ వాటిని చూస్తూ కూడా పక్కనుంచి చక్కర్లు కొడుతూ రాకపోకలు సాగిస్తున్నారే కానీ పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ రోడ్డు మార్గమధ్యంలోని డిగ్రీ కళాశాల ముందు, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు గుంటలు అలాగే ఈ ప్రాంతంలో ఉన్న మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి మార్గమధ్యంలో ఇరువైపు రోడ్డు మాదయ నీరు నిలిచినవి ఇలా అనేక దృశ్యాలు ఉన్నాయి. మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రి కు ప్రతి రోజు బాలింతలు, గర్భిని మహిళలు వైద్యము కోసం ఈ రోడ్డు మేద ప్రయాణం చేసి రాకపోకలు సాగించాలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పోచెడిపోయిన గుంటలలో నిలిచిన నీటిని తొల గించాలి, అదేవిధంగా పెద్ద పెద్ద గుంటలతో పూర్తిగా చెడిపోయిన సిమెంట్ రోడ్డును యుద్ధ ప్రాతిపదిక మీద మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు

**– కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి

**◆ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి ◆ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్**

**మంచిర్యాల, 22, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలని, గణేష్ ఉత్సవా లు ప్రశాంతంగా జరిగేలా చూడాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., అన్నారు .జులై నెల నేరా సమీక్షలో భాగంగా శుక్రవారం రామగుండం పోలీస్ కమిష నరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలోపోలీస్ కమిషనర్ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పి దాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధి కారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు . ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని గతంలో నమోదైన పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అంద జేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజలతో మంచి సత్సంబంధాలు పెరుగుతాయని, ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలని, ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతా లను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివార ణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని, ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య అని, సైబర్ క్రైమ్స్‌పై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రజలకు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్‌పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తుకు సిద్ధంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడి న చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణకు ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయాలని, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలుకి పంపాలన్నారు. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

**వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి :** వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే అధికారులు సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వద్దని, మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసు కోవాలని, మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యతని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని,సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని, నిరంతరంసామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామన్నారు. రామగుం డం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ , మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 16 లక్షల 69 వేల 675లని, పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది.

157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 77 లక్షల 63 వేల 420 అని, ఈ కేసు లలో నిందితులను పట్టుకొవడంలో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ఐ తిరుపతి, ఏ ఎస్ఐలు ముగ్గురు, ఒక హెడ్ కాన్స్టే బుల్, కాన్స్టేబుల్స్ 15 మంది, ఓకే హోం గార్డ్స్‌లకు సీపీ క్యాష్ రివార్డ్ అంద చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, సీఐలు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, సిసి హరీష్ లు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు కాంగ్రెస్, బిఆర్ఎస్, మార్వాడి గోబ్యాక్ బందు పిలుపు చట్ట విరుద్ధం

**• మంచిర్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్**

**• ముందస్తుగా పలువురు బిజెపి నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**



**మంచిర్యాల, 22, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** కమ్యూనిస్టు కాంగ్రెస్, బిఆర్ఎస్,మార్వాడి గోబ్యాక్ బందు పిలుపు చట్ట విరుద్ధ మని మంచిర్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం 6 గంటలకు పోలీసులు ముందస్తుగా పలువురు బిజెపి నాయకులను అరెస్టు చేశారు. పట్టణ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్, తుల ఆంజనేయులు, బండి మల్లికార్జున్, బోయిని హరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి, మేరడి కొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, ఎలుకపెల్లి పవన్‌లు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా అమీరిశెట్టి రాజ్ కుమార్ మాట్లాడుతూ , బందుకు పిలుపు ఇచ్చిన వారిని కాకుండా బిజెపి నాయకుల అరెస్టులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. భారతదేశంలో ఎవరైనా ఎక్కడైనా నిర్భయంగా వ్యాపారం చేసుకోవచ్చని, కమ్యూనిస్టు ముసుగులో కాంగ్రెస్ బిఆర్.ఎస్, ఎంఐఎం పార్టీలు కలిసి ఆడుతున్న నాటకం ఇదని అన్నారు. గుజరాతీయులు హిందూ ధర్మాన్ని సనాతన ధర్మాన్ని కాపాడేటటువంటి వ్యక్తులని, వారందరూ భారతీయ జనతా పార్టీకి అనుకూలంగా ఉంటారువని, హిందూ ధర్మానికి అనుకూలంగా ఉంటారని ఒక ప్లాన్ ప్రకారం ఇదంతా జరుగుతున్నదన్నారు. అనేకమంది రోహన్యాలు వచ్చి హైదరాబాదులో ఉంటున్నా వాళ్ల గురించి మాట్లాడడానికి చేతకాని వీళ్లు పాతబస్తీ హైదరాబాదులో అనేక హింసాత్మక సంఘటనలు జరిగిన వాటి గురించి ఏనాడు మాట్లాడని వీళ్ళకు అసలు సిగ్గు శరం ఉందా అని ప్రశించారు . హిందూ సమాజాన్ని చీల్చాలని చూస్తే రాబోయే రోజుల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం ప్రజలే చెప్తారన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

**– కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

**– పనుల జాతరలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, 22, ఆగస్ట్, (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల చెన్నూర్ ప్రాంతం లోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేవలం కమీషన్ల కోసమే తుమ్మిదిహెట్టి నుంచి ఇక్కడకు ప్రాజెక్టును మార్చారని కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా కోటపల్లి మండలం దేవులవాడ గ్రామంలో 15 లక్షల నిధుల తో నిర్మించిన సిసి రోడ్ సెంట్రల్ లైటింగ్ పనులను శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఈ ప్రాంతంలోమునిగిపోయిన పంట పొలాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి గ్రామం వెలుగుతో నిండిపోవాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో పనుల జాతరలో భాగంగా అంగన్వాడి కేంద్రంకు భూమి పూజ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా కలక్టర్ దీపక్ కుమార్ లు సంబధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన తర్వాత కోటపల్లి మండలంలోని బబ్బర్ చెలుక, సుందరశాల రాంపూర్, దేవులవాడ, వెంచపల్లి ప్రాంతాల్లో బ్యాక్ వాటర్ తో రైతులు తమ పంటలను నష్టపోతు న్నారన్నారు. ప్రతీ సంవత్సరం ఇక్కడ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,గత అసెంబ్లీ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఇక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారన్న విషయాన్ని అసెంబ్లీలో చెప్పడం జరిగిందన్నారు. ప్రాజెక్టుకు కరకట్టలు కట్టాలని సంబంధిత మంత్రిని అడగడం జరిగిందని, ఏదైతే వరదలను కంట్రోల్ చేసి బ్యాక్ వాటర్ రాకుండా చేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హామీ ఇచ్చారని, తాను మంత్రి ఉత్తమ్ కుమార్ ను కలసి ఇక్కడ జరిగిన వాటిపైన ఒక ఎంక్వాయిరీ కమీషన్ వేసి విచారణ జరపాలని కోరతానన్నారు .ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, ఇప్పటికే మునిగిన పంట పొలాలను గుర్తించి సర్వే చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కాగా గ్రామ అభివృద్ధి పనులు ప్రారంభించినందుకు ఆ ప్రాంత ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

## కంపు కొడుతున్న మురికి కాలువలు



**మంచిర్యాల రూరల్ ఆగస్టు 22(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని రెడ్డి కాలనీలో మురికి కాలువలు చెత్తాచెదారాలతో నిండి దుర్వాసన వెదజల్లుతున్నాయి. నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించడం లేదని ప్రజలు ఆగ్రహిస్తున్నారు, మురుగు కాలువ ద్వారా వెలువడే దుర్వాసన వలన కాలనీ ప్రజలు వారి గృహాలలో నివసించలేకపోతున్నారు. అధికారులకు వేలల్లో జీతాలు అందుతున్న వారి విధులను సక్రమంగా నిర్వర్తించకపోవడం బాధాకరం.

ఇప్పటికైనా నగరపాలక సంస్థ కమిషనర్ స్పందించి శానిటరీ ఇన్స్పెక్టర్ సమన్వయంతో మురికి కాలువలు శుభ్రం చేయించాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## బెజ్జూర్‌లో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం



**బెజ్జూర్ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచ కొండ శ్రీ వర్ధన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మండల కేంద్రంలోని గోల్కొండ గ్రామానికి చెందిన విమల కు పశువుల పాక ప్రభుత్వం ద్వార 92000రూపాయలు ఉపాధి హామీనిధులతో మంజూరు అయింది. అట్టి పనులకు భూమి పూజ నిర్వహించారు. ఉపాధి హామీలు వందరోజుల పని చేసిన చెందిన గాండ్ల పోశయ్య ను శాలువా, పూలమాలతో సత్కరించారు. పనుల జాతర ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అందజేశారు. మండలంలోని పోతే పెల్లి, కాటేపల్లి గ్రామాల్లో పశువుల పాకలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజన్న, ఈసీ రజినీకాంత్, బెజ్జూరు కార్యదర్శి వైకుంఠం, టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్, మాజీ సర్పంచ్ పెద్దల సుగుణ, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, నాయకులు హకీం, సురేష్ గౌడ్, గుమ్మల శ్రీనివాస్, సుంకర్ షణ్ముఖ, విష్ణుమూర్తి, శైలేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాహారదీక్ష వలనే వాహన రాకపోకలు ప్రారంభం

**– నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీష్ రాథోడ్**



**జన్నారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త శ్రీరాముల భూమాచారి మరియు బిజెపి ఎస్టీసెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బద్రీ నాయక్ ల నిరాహార దీక్ష చేయడం వలనే అటవీ శాఖ ఆంక్షలు సడలించి భారీ వాహన రాకపోకలు ప్రారంభమయ్యాయని నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా వారి ఇద్దరిని ఘనంగా సన్మానించారు. నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీశ్ రాథోడ్ మాట్లాడుతూ జన్నారం మండలం మీదుగా భారీ వాహన రాకపోకల కోసం 28 రోజులు వాననకు,ఎండనక రిలే నిరాహారదీక్ష చేసిన శ్రీరాముల భూమాచారి బద్రీ నాయక్ ల సేవలు మండల వాసులు మరిచిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పవన్ యాదవ్, సదా సింగ్ తదితరులు పాల్గొన్నారు

## డి20 కి సెలెక్ట్ అయిన నటరాజ కళాక్షేత్రం నృత్యకారులు




**జన్నారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** ఈ టీవీ నిర్వహించే అత్యంత ప్రతిష్టాత్మకమైన డాన్స్ ప్రోగ్రాం డి 20 కి జన్నారం నటరాజ కళాక్షేత్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు నటరాజ కళాక్షేత్రం మాస్టర్ నర్మద గౌడ్ తెలిపారు. నటరాజ కళాక్షేత్రానికి చెందిన సహస్ర గౌడ్, యశోద వర్షిని, యశోద మోక్షిత్ లు డాన్స్ మాస్టర్ శశి గ్రూప్ కి చెందిన రాజనందిని టీం లో సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈ టీవీలో నిర్వహించే డి 20 డాన్స్ ప్రోగ్రాం కి ఎంపికైన విద్యార్థులను అందుకు కారణమైన డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ ను పలువురు అభినందించారు

## విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టి.ఎస్.యు ఆధ్వర్యంలో ధర్నా



**జన్నారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టూడెంట్ యూనియన్(టీ.ఎస్.యు) రాష్ట్ర కార్యదర్శి గొల్లపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కళాశాల విద్యార్థులతో కలిసి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంలో మార్పు పేరిట ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్‌లో కోత విధించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం విద్యార్థులను విద్యకు దూరం చేయాలనే ఆలోచనతో 50 శాతం పాస్ అవ్వాలని 75% హాజరు ఉండాలని ప్రభుత్వం తీసుకొచ్చే నియమ నిబంధనలతో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు వివరించాలని ప్రశ్నించారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల కోసం ఉన్నత విద్యను అందించడానికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టారని, అట్టి పథకాన్ని ప్రస్తుత సీఎం కొత్త నియమ నిబంధనలతో విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేలా ఉన్నాయని అన్నారు. ఇలాంటి ఆలోచనలను వెంటనే విరమింప చేసుకొని విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల టి.ఎస్.యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో పాల్గొన్న పార్టీ, కార్మిక సంఘం ప్రతినిధులు



**మంచిర్యాల, 22, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ రాష్ట్ర రాజధాని మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఈ నెల 20,21,22 నుంచి జరుగుతున్న సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలో మంచిర్యాల జిల్లా నుంచి సిపిఐ పార్టీ, కార్మిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు కలవేణి శంకర్, మేకల దాసు ఇతర నాయకులు అలాగే పార్టీ అంబంధ కార్మిక సంఘం అయిన సింగరేణిలో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్, ఏఐటియుసి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరవి రాజకుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే. వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య తదితరలు పాల్గొన్నారు.

# పనుల జాతర 2025 ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే





**గద్వాల ఆగస్టు22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా గద్వాల మండలం,జిల్లెడ బండ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలసి శంకుస్థాపన చేశారు.శుక్రవారం పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం 13 కోట్ల రూపాయలతో గద్వాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు.గ్రామంలో 900 మంది ఉన్నారని,గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలలు,గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు.20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు.ఇట్టి భవనాన్ని వచ్చే మార్చ్ మాసంతం వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు, ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి దోమలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం కొత్తగా 2 వేల కోట్లతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను ఇప్పటికే మూడు వేల పనులను గుర్తించడం జరిగిందని,ఈ పనులన్నింటిని మార్చి మా సొంతం వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.గ్రామీణ ప్రజలు తమకు పని కావాలంటే సంబంధిత కార్యదర్శిని సంప్రదించాలని.ఉపాధి హామీ పథకం కింద రోజుకు 300 చొప్పున వంద రోజుల పని దినాలను కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామంలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో అవసరమైన సిసి రోడ్లు,మురికి కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు కొత్తగా సిసి రోడ్లు,భూగర్భ జలాలు పెంపొందించే విధంగా ఇంకుడు గుంతలు,అన్ని గ్రామాలకు అవసరమైన పంట పొలాలకు బాటలు,మురుగు కాలువలకు నిర్మించడం జరుగుతుందన్నారు.ఒక ఇంకుడు గుంతకు 7000 రూపాయలు అందించడం తెలియజేశారు. గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా రేషన్ కార్డులో అందనివారు దరఖాస్తు చేసుకుంటారు కొత్త కార్డులు మంజూరు చేస్తామన్నారు. త్వరలోనే గ్రామానికి రేషన్ డీలర్ ను నియమించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కలిసి వర్షాకాలంలో మంచి సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ కవీర్ దాస్, ఏఈ బషీర్,గ్రామ కార్యదర్శి కవిత, మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి,స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర 2025 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన

# కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్, ఎంపీడీవో, ఏపీవో పంచాయతీ సెక్రెటరీ




**చిన్నంబావి మండలం ఆగస్టు22(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండలం, పెద్ద మారూర్ గ్రామ పంచాయతీ కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ ను ప్రారంభించిన ఎంపీడీవో, రామస్వామి ఏపీవో, ధనుంజయరాజు, పంచాయతీ సెక్రెటరీ బి శ్రీనివాసులు, కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి సి. హనుమంతరావు, ఏఐఎంఎం దక్కర్లు .శుక్రవారం పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా అధికారులు పాల్గొని ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు.( గ్రామంలో 2300 మంది ఉన్నారని, గ్రామానికి అవసరమైన సిసి.రోడ్లు, మరుగుదొడ్లు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలలు, గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించడం జరుగుతుందన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన ఇంతకుముందే చేసుకోవడం జరిగిందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు,ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం.జరుగుతుందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి దోమలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం.జరిగిందన్నారు. ఇందుకు గాను ఇప్పటికే పనులను గుర్తించడం జరిగిందని.గ్రామీణ ప్రజలు తమకు పని కావాలంటే సంబంధిత కార్యదర్శిని సంప్రదించాలని. ఉపాధి హామీ పథకం కింద రోజు కూలి.300 చొప్పున వంద రోజుల పని దినాలను కల్పించడం. జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు. సింగిల్ విండో బగ్గారి నరసింహారెడ్డి హనుమంతరావు మాట్లాడుతూ, గ్రామంలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో అవసరమైన సిసి రోడ్లు,మురికి కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు కొత్తగా సిసి రోడ్లు,భూగర్భ జలాలు పెంపొందించే విధంగా ఇంకుడు గుంతలు, గ్రామానికి అవసరమైన మురుగు కాలువలకు నిర్మించడం జరుగుతుందన్నారు. ఒక ఇంకుడు గుంతకు 7000 రూపాయలు అందించడం తెలియజేశారు. గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఇంకా ఎవరికైనా రాణి ఉంటే రేషన్ కార్డులో అందనివారు దరఖాస్తు తీసుకోవాలన్నారు కొత్త కార్డులు మంజూరు చేస్తామన్నారు. వర్షాకాలంలో మంచి సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. రామస్వామి ఏపీఓ. ధనుంజయరాజు పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి. హనుమంతరావు. ఎస్ శ్రీనివాసులు నరేందర్ గౌడ్ సాక్షి రిపోర్టర్ భాస్కర్ చారి. ఏఐఎంఎం దక్కర్లు ఆశ వర్కర్లు మల్టీపర్పస్ వర్కర్లు వాచర్లు,మహిళా తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో " ఫ్రైడే- డ్రైడే "కార్యక్రమం



**చిన్నంబావి మండలం. ఆగస్టు 22 శుక్రవారం (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ ప్రభుత్వ ఎస్సీ. బాలుర హాస్టల్ లో "ఫ్రైడే-డ్రైడే" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ- మన%శీ% వనపర్తి కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మన హాస్టల్లో క్రమం తప్పకుండ ప్రతి శుక్రవారం"ఫ్రైడే-డ్రైడే"కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇదే స్ఫూర్తితో ఇకముందు కూడా మన హాస్టల్, మన ఇంటి పరిసరాలలో ఎక్కడ నీళ్లు నిలువకుండ చూసుకుందాము.పనికిరాని పాత వస్తువులను ఊరికి దూరంగా పడవేసి,దోమలబారి నుంచి ఎలాంటి రోగాల రాకుండా మనల్ని మనం కాపాడుకుందాము. ఈ విషయం తెలియని వారికి తెలియజేద్దాం. ఆరోగ్య రహిత గ్రామంగా మన ఊరిని మనం తీర్చిదిద్దుకుందాము అన్నారు. అనంతరం నర్సరీ నుంచి తెచ్చిన భవిష్యత్తులో పనికివచ్చే కొన్ని మొక్కల్ని నాటారు. ఈ కార్యక్రమ%శీ%లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డితో పాటు, విద్యార్థులు, వర్కర్స్ నరేష్, గోవింద, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు

# అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

**దేవరకద్ర ఆగస్టు 22 ప్రజా జ్యోతి** దేవరకద్ర బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జెట్టి నరసింహ రెడ్డి అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యానికి ఒక చీకటి రోజని దేవరకద్ర బి ఆర్ ఎస్ నేతలు పేర్కొన్నారు. వారు ఈ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీ ఆర్ నేతలు శుక్రవారం మాట్లాడుతూ..%-%ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు జెట్టి నరసింహ రెడ్డిని అరెస్ట్ చేసి రాక్షసానందం పడతారా ఏమో కానీ...ఇది నిలబడే కేసు కాదు. గతంలో జరిగిన ఒక సందర్భాన్ని అడ్డం పెట్టుకుని ఒక దళిత కాంగ్రెస్ నాయకుని చేత అసత్య ఆరోపణలు చేయించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లో అక్రమంగా ఇరికించాలని చూస్తున్నారు. కాంగ్రెస్ కుట్రలో భాగంగానే జెట్టి నరసింహ రెడ్డిని అరెస్టు చేశారు. జెట్టి నరసింహ రెడ్డి దేవరకద్ర మండలంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా చూసి ఓర్వలేక ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది కేవలం కాంగ్రెస్ కక్షపూరితంగా స్థానిక పోలీసుల ప్రోద్బలంతో బీ ఆర్ ఎస్ నేత పై తప్పుడు కేసు పెట్టారని ఫైర్ అయ్యారు. అక్రమంగా అరెస్ట్ చేసింది కాకుండా బెయిల్ తీసుకోకుండా ఆలస్యం చేస్తూ శనివారం, ఆదివారం కోర్టు సెలవులు ఉండటంతో ఎలాగైనా జైలు లో ఉంచేలా కాంగ్రెస్ పోలీసులచే విఫల ప్రయత్నాలు చేయిస్తున్నారని.. ఇలాంటి వికృత చేష్టలతో బీ ఆర్ ఎస్ నేతలను బయపెట్టలేరని.. కోర్టులు, కేసులు మాకు కొత్త కాదు తెలంగాణ ఉద్యమంలోనే ఎన్నో కేసులు, అరెస్ట్ లు చూశాము.. నిజానికి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేకపోయింది. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం మొదలుపెట్టారు. ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమం పైన దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. తప్పుడు కేసులకు, అరెస్టులకు భయపడేది లేదు అని ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నేతలు హెచ్చరించారు.

## సెప్టెంబర్ 1న మహాధర్నాను

# విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగులకు పిలుపు

– పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ ఏ శంభులింగం



**దామరగిద్ద ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర తలపెట్టిన్నను మహాధర్నా ను వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు పాల్గొని సెప్టెంబర్ 1న మహాధర్నాను విజయవంతం చేయాలని శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ ఏ శంభులింగం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపముగా మారిన మహమ్మారి సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం తగ్గేదే లేదు అంటూ పోరాటానికి సిద్ధమవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. ఈ 20 నెలల కాలంలో సిపిఎస్ గురించి మాట్లాడడం లేదు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఖమ్మం పర్యటనలో అధికారంలోకి రాగానే సిపిఎస్ రద్దు చేస్తామని అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సభలో సిపిఎస్ రద్దు చేస్తామని ప్రజాసభలో చెప్పినారు ఆనాటి మాటలు అధికారంలోకి రాగానే మర్చిపోయారా అని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఉద్యోగులను మలకన చూస్తే తక్షణమే రాష్ట్రమంతటా పోరాటం ఉధృతం చేస్తామని ప్రజా ప్రతినిధులను శాసనసభ్యులను తిరుగనివ్వకుండా అడ్డుకుంటాం అని ప్రభుత్వాని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నేటి పర్యటన వివరాలు



**నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 22 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి నేడు (శనివారం) నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 9.30 గం.లకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలకపల్లి, తిమ్మాజీపేట,తాడూర్ మండలాల లబ్దిదారులకు %జీ-శీ% చెక్కులను అందజేస్తారు. ఉ: 11:30 గంటలకు బిజినపల్లి మండలం వెలగొండలో గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,%గ్రా% భవనాలను ప్రారంభిస్తారు, మ:01.00 గంటలకు బిజినపల్లి మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన కమిటీ హాల్, పాఠశాల కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభించి ఐడీవలె కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేస్తారు.మధ్యాహ్నం 03.00 గంటలకు నాగర్ కర్నూల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తారు.మ:3.30 గం.లకు తాడూరు మండల పరిధిలోని గుంతకోడూరు గ్రామంలో నూతనంగా మంజూరు అయిన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తారు. కావున నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు.

## నేడు, పెన్షన్ విద్రోహ

# దినాన్ని జయప్రదం చేయండి

– తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)

**గద్వాల ఆగస్టు22(ప్రజా జ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా ఆగష్టు 23(శనివారం)న,పెన్షన్ విద్రోహ దినాన్ని జోగులాంబ గద్వాల జిల్లాలో అన్ని పాఠశాలలో విజయవంతం చేయగలరని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పి.మనోహర్ రెడ్డి,ఐ.శ్రీధర్ రెడ్డి ఉపాధ్యాయులకు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఆగస్టు 23న,అన్ని పాఠశాల లలో నల్ల బ్యాడ్జ్ లు ధరించి విధులను నిర్వహించాలి.మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎమ్మార్వో ల ద్వారా ముఖ్యమంత్రికి సిపిఎస్ రద్దు మీద ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి అని వినతి పత్రం ఇవ్వాలి.సాయంత్రం జిల్లా కలెక్టర్ కి సిపిఎస్ రద్దు గురించి,జీ.ఓ.ఎం.ఎస్ నం.28 గురించి వినతిపత్రం ఇవ్వాలని తెలియజేశారు.

## మిషన్ భగీరథ

# నీరు తాగడం ఆరోగ్యకరం



**పెబ్బేరు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** మండలంలోని బునియాదిపురం గ్రామంలో మిషన్ భగీరథ నీటి యొక్క ఫిల్టరింగ్ విధానాన్ని మరియు నీటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించి చెబుతున్న మిషన్ భగీరథ ఏఈ దేవన్న మరియు పి ఎం శ్రీ ప్రాథమికోన్నత పాఠశాల బునియాదిపురం ప్రధానోపాధ్యాయులు నాగ శేషు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ దయానంద్. ఈ కార్యక్రమంలో అత్యంత నాణ్యవంతంగా ఫిల్టర్ అవుతున్న మిషన్ భగీరథ నీటిని తాగడం ద్వారా అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండొచ్చని దేవన్న వివరించి చెప్పడం జరిగింది.

# మృతుడు కుటుంబానికి రావుల భరోసా



**పెబ్బేరు ఆగస్టు 22 ( ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన సుగురు పెంటయ్య మరణించారు. ఈ విషయాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణసాయి, దిలీప్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం ద్వారా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి(5000) ఆర్థిక సాయ అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కరుణసాయి, వనంతరావు, భీష్మ, మొగులయ్య సంతోష్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మెడిటేషన్ శిక్షణలో వనపర్తి

# జిల్లా ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు



**పెబ్బేరుఆగస్టు (ప్రజా జ్యోతి)** వీవనపర్తి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల గద్వాల్ జిల్లాలో ఆర్ట్ ఫుల్ నెస్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ప్రతి కళాశాలలో విద్యార్థులకు భయము ఒత్తిడి ఆందోళన నుండి విముక్తి చేయడానికి, విద్యార్థి కౌన్సిలర్ గా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అపాయింట్ అయిన అధ్యాపకులకు, తేదీ 21.8.25 నుండి, 22.8 2025 వరకు, అధ్యాపకులకు రెండు రోజుల మెడిటేషన్ యోగ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల యొక్క మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి , గురికాకుండా, మన హద్దుల తెరలు లేకుండా, మనల్ని సంపూర్ణంగా చేసి, తద్వారా ప్రపంచాన్ని నూతన దృక్పథంతో చూసేలాగా చేస్తుందని హార్ట్‌ఫుల్నెస్ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో కన్హ శాంతి వనం రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో శిక్షకురాలు లలిత, శరత్, బాలస్వామి ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆందోళన, భయము, తొలగించటానికి కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ కళాశాల చదివే విద్యార్థుల యొక్క మానసిక ఆందోళనలు భయము ఒత్తిడి , గురికాకుండా, మన హద్దుల తెరలు లేకుండా, మనల్ని సంపూర్ణంగా చేసి, తద్వారా ప్రపంచాన్ని నూతన దృక్పథంతో చూసేలాగా చేస్తుందని హార్ట్‌ఫుల్నెస్ శిక్షణ కార్యక్రమం గద్వాల్ జిల్లాలో కన్హ శాంతి వనం రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో శిక్షకురాలు లలిత, శరత్, బాలస్వామి ఆధ్వర్యంలో విద్యార్థుల మానసిక ఆందోళన, భయము, తొలగించటానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చివరి రోజు గద్వాల్ జిల్లా విద్యాధికారి హృదయ రాజు పాల్గొని విద్యార్థుల మానసిక ఒత్తిడి నుండి దూరం చేయాలని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నవారు సి కృష్ణయ్య, ప్రవీణ్ కుమార్, వీరయ్య, వెంకటకృష్ణ, యాదగిరి, వెంకటేష్, కురుమూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, సునీల్ కుమార్, కల్పన, సువర్ణ, సాజిదా బేగం అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐకెపి మహిళలకు వాటర్ క్యాన్లు పంపిణీ

బిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ చైర్మన్, మాజీ టీపీసీసీ కార్యదర్శి సుధీర్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్యలో శుక్రవారం ఐకెపి మహిళలకు మాజీ టిపిసిసి కార్యదర్శి, బిల్లా సుధీర్ రెడ్డి, తన కూతురు బిల్లాశివాని రెడ్డి ట్రస్ట్ స్మారకార్థం హైజిన్ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కూతురు స్మారకార్థం ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించానని చెవిటి మూగ విద్యార్థులకు పాఠశాలల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని, హెల్త్ క్యాంపులు, అన్నదాన శిబిరాలు, వృద్ధులు నిరుపేదలు అనాథలకు ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ ఉన్నానని అన్నారు. వారం రోజుల క్రితం టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలలో తన కూతురి స్మరకార్థం వాటర్ క్యాన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవేపరమావధిగాకార్యక్రమాలను నిర్వహిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వివో మహిళలకు( 60 )మందికి క్యాన్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రవీందర్, సి సియాదగిరి , మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ,కాంగ్రెస్ నాయకులు మాజీ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ మాచర్ల ప్రభాకర్ ,సురేందర్‌రావు, తౌడిశెట్టి రామారావు, ఎండి నయీమ్, తదితరులు పాల్గొన్నారు

## గట్టికల్లు గ్రామంలో పనుల జాతర

డిఎల్‌పిఓ వేదవతి



**రాయపర్తి ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామ పంచాయితీ నందు శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతి సమక్షంలో గ్రామసభ నిర్వహించి, ఉపాధి హామీ, దివ్యాంగులకు గ్రామ పంచాయితీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌కు సన్మానం చేయడం జరిగింది అని ఎంపీఈవో కూచన ప్రకాష్ తెలిపారు. కమ్యూనిటీ ఇంకుడుగుంతలు, వ్యక్తిగత ఇంకుడు గుంతల కు ముగ్గు పోసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ వేదవతి యుపిఎస్ పాఠశాలలను సందర్శించి, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు కార్యక్రమం లో పాల్గొని మహిళా విద్యా వాలంటీర్ లకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు తడిచెత్త, పొడి చెత్త, ఎరువు తయారీ గురించి అవగాహన కలిగించారు. స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం మరియు అంగన్వాడీ సెంటర్ లను తనిఖీ చేశారు. వాటి నిర్వహణకు సంబంధించి వివరాలు అడిగిసమర్థవం తంగా నిర్వహించాలని తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాములో మండల పంచాయతీ అధికారి కుచన ప్రకాష్, ప్రధానో పాధ్యాయులు నరసింహారావు, అంగన్వాడీ టీచర్ రాణి, పంచాయతీ కార్యదర్శి గాదె సుమలత, వివో అధ్యక్షురాలు సంధ్యారాణి, సి.ఏ ధనలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్, చిన్నాల రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు రూ.150 కోట్లు మంజూరు

- సిఎం రేవంత్ రెడ్డికి మంత్రులు సీతక్క,సురేఖకు కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** మేడారం జాతరకు రూ. 150 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు సీతక్క,కొండా సురేఖలకు కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ.. జనవరి మాసంలో ప్రారంభమయ్యే ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం మహా జాతర కొరకు రూ. 150 కోట్లు నిధులు మంజూరు చేసి పనులను శాశ్వత ప్రాతిపాదికన నిర్మించుటకు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు సీతక్క,సురేఖలకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం సెంటర్లో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ విచ్చేస్తున్నారని,కావున ములుగు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, నాయకులు అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## అంగన్వాడీ బిల్డింగ్‌కు భూమి పూజ చేసిన మంత్రి సీతక్క



**కొత్తగూడ ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పనుల జాతర–2025, కార్యక్రమంలో భాగంగాకొత్తగూడ మండల కేంద్రంలో 12,లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రం నూతన బిల్డింగ్ కు భూమి పూజ చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు

జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఆగస్ట్ 22 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నియోజకవర్గ పార్టీ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలలో శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ పోలీస్ ఏఎస్ఐ సంపత్ కుమార్‌కు త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం వితరణ

ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి శాఖ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో



**ఎల్కతుర్తి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్ ఏఎస్ఐ సంపత్ కుమార్‌కు త్రైత సిద్ధాంత భగవద్గీత అందించామని ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మరియు హుజురాబాద్ శాఖ సభ్యులు శ్రీ రామోజు సతీష్ చారి తెలియజేశారు. ఈ మధ్యకాలంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలను చూసి ఎంతో శ్రద్ధగా భగవద్గీత గ్రంథం కావాలని అడిగిమరీ తీసుకోవడం జరిగింది. భగవద్గీతను అందిస్తూ త్రైత సిద్ధాంతం యొక్క ఉద్దేశాన్ని సదానిరంజన్ సిద్ధాంతి తెలియపరుస్తూ భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తియోగంలో 16,17,శ్లోకాలు ఆధారం చేసుకుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంత భగవద్గీతను రచించారని క్షరుడు, అక్షరడు, పురుషోత్తముడు అని ఉన్న శ్లోకంలోని భావాన్ని జీవాత్మ ఆత్మ పరమాత్మగా ముగ్గురు పురుషులు శరీరంలో ఉన్నారని శరీరంలో అరచేతిలో మూడు రేఖలు అలాగే కనుగుడ్డులో మూడు భాగాలు తల లోపల తామస, రాజస, సాత్విక అను మూడు గుణభాగాలు ఇవన్నీ కూడా త్రైతాన్ని సూచిస్తున్నాయని దైవ జ్ఞానం అంతా భగవద్గీత రూపంలో శరీరం లోనే జ్ఞానమంతా ఉన్నదని పుట్టినటు వంటి ప్రతి మనిషి భగవద్గీతలో ఉన్నటువంటి జ్ఞానము వాటి ధర్మాలు బ్రహ్మయోగము, కర్మయోగము, భక్తియోగము తెలుసుకొని ఆచరించి మోక్షం పొందాలని త్రైత సిద్ధాంత భగవద్గీత తెలియజేస్తుందని సదా నిరంజన్ సిద్ధాంతి మరియు శ్రీరామోజు సతీష్ చారి, వివరించారు రిటైర్డ్ ఎస్ఐ సంపత్ కుమార్ చాలా శ్రద్ధగా జ్ఞానమంత విని గ్రంథము చదువుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్ శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల.రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి



రాజకీయ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర నాయకులు సోమయ్య

**తొర్రూరు, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** దేశంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేందుకు గ్రామ శాఖల స్థాయిలో నుండి పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి పార్టీ ఆడిందే ఆట,పాడిందే పాట చందంగా పాలిస్తుందని మండిపడ్డారు. స్వతంత్రంగా పని చేసే ఎన్నికల సంఘాన్ని చేతిలోకి తీసుకొని బీహార్‌లో సామూహికంగా ఓట్ల తొలగింపు చేపట్టి రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసిందని వారు పేర్కొన్నారు. బిజెపి మెజారిటీ మతాన్ని రెచ్చగొట్టి ఆయా ఓట్లను ఐక్యం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందుతుందన్నారు. ప్రజాస్వామాన్యాన్ని అణచి వేస్తుందని, అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుంద న్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులకు పాల్పడుతూ సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తుందన్నారు. అనంతరం గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో గట్టెక్క దానికి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్ళి ప్రజా పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. క్లాసులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జన్నుపురెడ్డి సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి యం.డి.యాకూబ్, గునిగంటి మోహన్, సీతారాం, హరి,మండల నాయకులు యం.సాంబయ్య, జె.శ్రీనివాస్, దొనక దర్గయ్య, సాయి మల్లు, జితేందర్ రెడ్డి, డి.యాకయ్య, బొల్లం మమత, కె.యాకయ్య, కొత్త వెంకటరెడ్డి, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, యన మాల క్రాంతి కుమార్, బోర స్వామి, వెంకటేశ్వర్లు, ఉమ్మగాని యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి

- 'పనుల జాతర'లో భూమి పూజలు
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**దామెర, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పనుల జాతర-2025 (పనుల ప్రారంభోత్సవం మరియు కొత్తగా ప్రారంభించే పనులకు భూమిపూజ కార్యక్రమం)లో భాగంగా దామెర మండలం పసరగొండ గ్రామంలో అంగన్వాడి భవనానికి, ఊరుగొండ గ్రామంలో గ్రామ పంచాయితీ భవనానికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరకాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన ధ్యేయం అని అన్నారు. గత ప్రభుత్వంలో శిలాఫలకాలికే పనులు పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో దోచుకుతున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, బీరం సుధాకర్ రెడ్డి, జక్కుల రవీందర్, సదిరం పోచయ్య, దురిశెట్టి బిక్షపతి, మల్లాడి రాజిరెడ్డి, డిఆర్డివో మేన శ్రీను, ఎంపిడివో గుమ్మడి కల్పన, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపివో రంగా చారి, ఏపిఓ శారద తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుల కోసం వెంట్రుకలు విరాళంగా ఇచ్చిన విద్యార్థిని



**హసన్‌పర్తి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి కేంద్రం లో శ్రీ సాయి జూనియర్ కళాశాల బైపీసీ విద్యార్థిని కౌటం మేఘన క్యాన్సర్ బాధితుల కోసం తన తల వెంట్రుకలను విరాళంగా ఇచ్చింది. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జనగాం శివకుమార్‌కు వెంట్రుకలను అందజేసింది. అనంతరం విద్యార్థిని మేఘన మాట్లాడుతూ: "టెలివిజన్‌లో ఒక కార్యక్రమం చూసి క్యాన్సర్ రోగులు రేడియేషన్ వల్ల వెంట్రుకలు కోల్పోతున్నారని తెలిసింది. వారికి సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు విగ్గులు తయారుచేసి ఇస్తున్నాయని, పలువురు ప్రముఖులు కూడా తమ వెంట్రుకలు అందజేస్తున్నారని తెలుసుకొని నేనూ ఇదే మార్గంలో సహాయం చేయాలని నిర్ణయించుకున్నాను" అని తెలిపింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ: "చిన్న వయసులోనే పెద్ద మనసు చూపిన మేఘన చేసిన పని సమాజానికి, ముఖ్యంగా మహిళలకు ఆదర్శం" అని ప్రశంసించారు. అనంతరం మేఘనకు శాలువా కప్పి సత్కరించారు. మేఘన తల వెంట్రుకలను హైదరాబాద్ హెయిర్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థకు కొరియర్ ద్వారా పంపనున్నట్టు ప్రిన్సిపాల్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేదాసి శ్రీ వెంకటేశ్వర కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అనుమాండ్ల విద్యాసాగర్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజాకు మెమోరాండం ఇచ్చిన చింత కింది కుమారస్వామి



**నల్లబెల్లి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన 42శాతం స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే 9వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించడానికి కావాల్సిన ఒత్తిడిని కేంద్ర ప్రభుత్వం మీదా పెంచాలని కోరుతూ సిపిఐ ఆల్ ఇండియా కార్యదర్శి డి రాజాకు ,బిసి హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మేడ్చల్ గాజుల రామారంలో జరుగుతున్న సిపిఐ 4వ రాష్ట్ర మహాసభలో ఆహ్వానితులుగా పాల్గొన్న కుమారస్వామి,ఈ మహాసభలో పాల్గొనడానికి విచ్చేసిన డి రాజాకు. ఇచ్చిన వినతిపత్రంలో దేశవ్యాప్తంగా కుల జన గణన చేపట్టడానికి కేంద్రం వివిధ రాష్ట్రాలే కులజనగణన చేపట్టే విధంగా ఆదేశాలు ఇచ్చిన ఎడల అనతి కాలంలోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాల చేత ఆయా రాష్ట్రాలలో కుల జనగణన చేపట్టడం ద్వారా త్వరగా దేశవ్యాప్తంగా కులజనగణన పూర్తవుతుందన్నారు. ఈ సర్వే ఆధారంగా దేశవ్యాప్తంగా చట్టసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో బీసీల వాటా బీసీ కి ఇచ్చే విధంగా పార్లమెంటులో బిల్లు తేవచ్చన్నారు. అలా కాకుండా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులజనగణన చేపట్టాలంటే 2028 వరకు పూర్తి చేస్తామనీ దాటవేత వైఖరిని ప్రదర్శించడమే కాకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం బీసీలను వాడుకొనే దురుద్దేశంతో ఉన్నట్టు కనపడుతుందన్నారు. సకల రంగాల్లో బీసీల వాటా కోసం సిపిఐ పార్టీ మరింత తగిన చొరవ చూపాలని వినతిపత్రంలో కోరారు. కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్న వర్గ పోరాటాలలో భాగంగా అన్ని వర్గాలలో మెజారిటీగా బీసీలే ఉన్నారన్నారు. ఈ రిజర్వేషన్లను సాధించడం ద్వారా అన్ని పార్టీలలో ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరిగుతుందన్నారు. ఈ వినతి పత్రాన్ని స్వీకరించిన డి రాజా. స్పందిస్తూ సెప్టెంబర్ లో చండీఘర్ లో జరగబోయే ఆల్ ఇండియా మహాసభలో చర్చించి తగిన కార్యాచరణ తప్పకుండా రూపొందిస్తామని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతామని తెలిపారనీ అన్నారు. కుమారస్వామి వెంట సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లా టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం




**హసన్ పర్తి, ఆగస్టు-22 (ప్రజా జ్యోతి) :** కిట్స్ వరంగల్ ఇండోర్ స్టేడియంలో నేటి నుంచి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2025 ప్రారంభంకానుంది. ఈ ప్రారం భోత్సవానికి కిట్స్ వరంగల్ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్య క్రమానికి జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు అకారపు హరీష్ అధ్యక్షత వహిస్తారు. ఆగస్టు 23, 24 తేదీలలో జరిగే ఈ పోటీలను వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు హరీష్ తెలిపారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందిం చడమే ఈ టోర్నమెంట్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్-19 బాల, బాలికలతో పాటు పురుషులు, మహిళలకు సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్టు చెప్పారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## నిరుపేదలకు సేవలందించడం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ లక్ష్యం

బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి




**రాయపర్తి ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలోపలు బాధిత కుటుంబలు అయిన అలవాల ఉప్పలయ్య,దాసరి సమ్మక్కమెరుగు యాదగిరి, తులసి నాయక్ ఇటీవల ఆసుపత్రిలో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పెరటి యాదవ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని మధు, గారే నరేష్, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, ఎండీ యకూబ్, గారే విష్ణు, ప్రవీణ్ స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ చిన్నల లక్ష్మి నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు చిర్ర యక సాయిలు, పనికిర విజయ్, చిన్నల రఘు, దాసరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

– ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన




**ఆత్మకూరు, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపేందుకు కృషి చేస్తున్నదని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ కు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ద్వారా గ్రామాలు, పట్టణాల్లో సేకరించే ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా రీసైకిల్ చేయడం జరుగుతుందని చెప్పారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ యూనిట్ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించు కోవాలని, పునర్వినియోగం చేయడం అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కమలాపురం రమేష్, బీరం సుధాకర్ రెడ్డి, పరికిరాల వాసు, పర్వతగిరి రాజు, అలువాల రవి, ఏరుకొండ రవిందర్ గౌడ్, కోల రమేష్, రేవూరి రణధీర్ రెడ్డి, కక్కెర్ల రాజు, రాజస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి




**చెన్నారావుపేట ఆగస్టు 22( ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ పాపయ్య పేట గ్రామాల్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభోత్సవ నూతన పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనులకు శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను ప్రారంభించారు ..జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు... రైతులు ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు ..అమీనాబాద్ గ్రామంలో 15 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు..అలాగే పాపయ్యపేట గ్రామంలో సుమారు 20 లక్షల పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏపిడి స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ ఏపీఎం అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ పీసీసీ సభ్యులు మండల అధ్యక్షుడు మండల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్లు మండల కమిటీ నాయకులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో పేదలకు ఆర్థిక చేయూత సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి (తిరుమలగిరి), ఆగస్టు 22,(ప్రజా జ్యోతి): పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు.

శుక్రవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ దవాఖానల్లో చికిత్స పొందిన నియోజకవర్గంలోని 9 మండలాలకు చెందిన 105





మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన రూ.42 లక్షల 9 వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం చేయడంతో ఈ పథకం వరంలా మారిందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే సామెల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, జిల్లా నాయకులు దాసరి శ్రీను,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, కొండరాజు, తడకమల్ల పరుశురాం,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమానికి సిద్ధం

### -యల్క సోమయ్య గౌడ్

అనంతగిరి,ఆగస్టు 22 ప్రజా జ్యోతి: జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల రెండవ మహాసభకు ముఖ్య



అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న జిల్లాలో పెండింగ్ క్లైములను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, నూతన విధానాలను ప్రవేశపెట్టి కార్మికులకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందని, తక్షణమే జిల్లాలో ఉన్న పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేసి కార్మికులకు నష్టం కలిగించే బయోమెట్రిక్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేకపోతే ఉద్యమానికి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు రాధాకృష్ణ మాట్లాడుతూ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని,సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ అప్ప చెప్పవద్దని, నిధులను పక్కదారి పట్టించాలని చూస్తున్న ప్రభుత్వ ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా నూకల కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా మాదాసు శ్రీను, ప్రధాన కార్యదర్శి మాదాసు సంగయ్య, సహాయ కార్యదర్శి మాదాసు శీను, కమిటీ సభ్యులుగా మట్టపల్లి ఉపేందర్, చల్ల కనకయ్య, కొత్తపల్లి అబ్రెల్లి,వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గండు ఉపేందర్ గౌడ్,దార్ల గురవయ్య, మాదాసు గామయ్య,సురేష్, బ్రహ్మచారి,గోపి,వెంకటేశ్వర్లు, బుచ్చయ్య,ఉపేందర్, సత్యనారాయణ, పాపయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడిస్ గో బ్యాక్ నినాదంతో నాంపల్లి సంపూర్ణ బంద్

నాంపల్లి, ఆగస్టు,22(ప్రజా జ్యోతి): మార్వాడీలకు వ్యతిరేకంగా నాంపల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం మార్వాడిస్ గో బ్యాక్- తెలంగాణ బంద్ పలు వర్తక దుకాణాలు నిర్వహించారు. నాసిరకం వస్తువులు అమ్ముతూ స్థానిక ప్రజలను మోసం చేస్తున్నారంటూ స్వచ్ఛంద బంద్ చేశారు. ఈ బందులో కిరాణం, ఎలక్ట్రికల్, శానిటరీ, మొబైల్ ,పెయింటింగ్ షాప్ యజమానులు



బంద్ లో పాల్గొన్నారు. మార్వాడిస్ గో బ్యాక్ , తెలంగాణ బచావో మార్వాడి హటావో అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలకు చెందిన మార్వాడీలు తెలంగాణకు వలస వచ్చి, ఇక్కడ నాసి రకం వస్తువులు విక్రయిస్తూ మోసాలకుపాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి జిఎస్టి ఎగవేస్తూ తక్కువ ధరలకే వస్తువులను విక్రయిస్తూ తమ వ్యాపారాలను దెబ్బతీస్తున్నాన్నారు. ఎన్నో ఏళ్లగా వ్యాపారంతో జీవనం సాగిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న తమకు వలస వ్యాపారుల వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన వ్యాపారాలు లేక పనులు లేక స్థానిక వ్యాపారులు అవస్థలు పడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కొరకే పనుల జాతర

### కోదాడ ఎమ్మెల్యే నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి

మునగాల, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, రోడ్లు, గ్రామీణ ప్రాంతాల సమస్యలను పరిష్కరించడం కోసం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో పనుల జాతర ఘనంగా ప్రారంభం అయింది.లక్షకు పైగా పనుల జాతర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గత ఏడాది (అక్టోబర్ నుండి అక్టోబర్ వరకు)నిర్వహించిన పనులను ప్రారంభోత్సవాలు చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పనుల జాతర కింద చేపట్టిన పనులకు శంకుస్థాపనలు చేశారు. కాగా ఈ సారి మండల వ్యాప్తంగా 82 లక్షల 14 వేల 890 రూపాయిలతో లక్షకు పైగా పనులను చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. గ్రామాలలో ప్రజలకు ఉపాధి కల్పనతో పాటూ ప్రగతి సాధన పనుల జాతర ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మొత్తం82,14,890 లక్షల రూపాయలతో లక్ష పైగా పనులకు శ్రీకారం చుట్టారు. పనుల జాతర తో పాటుగా ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా వంటి కీలక విభాగాల ద్వారా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులను కూడా ప్రారంభించనున్నారు. ప్రజా ప్రతినిధులు సక్సెస్ చేయాలన్న ఉత్తం పద్మావతి రెడ్డి ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు, గ్రామీణ అభివృద్ధికి ఈ పనుల జాతర కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇది రాజకీయాలకు అతీతమైన పండుగ అని ఈ పనుల జాతరలో పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు అందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం ఉన్న అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు సక్సెస్ చేయాలని కోరారు. పల్లెల్లో ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు, ఉపాధి అవకాశాల కల్పనకు, జల సంరక్షణకు, వ్యవసాయ అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులందరూ రాజకీయాలను పక్కనపెట్టి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర అభివృద్ధికి పనుల జాతర బాటలు వేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ సీఈవో శిరీష, ఆర్డీవో సూర్యనారాయణ, మండల తాసిల్దార్ చంద్రశేఖర్, మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, ప్రాథమిక వైద్యాధికారి రవీందర్, ఎంపీఓ నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, మునగాల మాజీ సర్పంచ్ చింతకాయలు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ ఉప్పుల జానకి రెడ్డి కొలిశెట్టి బుచ్చి పాపయ్య, గంధం సైదులుమండవ శ్రీనివాస్ ,గుండు నాగేశ్వరరావు, శెట్టి గిరి , పసుపులేటి గోపి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, కలుకోవా గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్, కొంపల్లి అక్కినపల్లి రవి, అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ మ్యాట్లు, పాల్గొన్నారు





## పెద్దిస్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో దేదీప్య పాఠశాలలో ఉచితకంటి వైద్య శిబిరం

భువనగిరి,ఆగస్ట్ 22(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని దేదీప్య పాఠశాలలో పెద్దిస్ కంటి ఆసుపత్రి,ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు,ఎమ్మెస్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ పెద్ది సంతోష్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ కంటి చూపు మెరుగ్గా చురుగ్గ ఉండాలంటే ఆకు కూరలు తినాలని విద్యార్థులకు సూచించారు అదే విధంగా,కంటిలో ఏదైనా పడితే నలుపరాదని వెంటనే చల్లటి నీటితో కండ్లను శుభ్రంగా కడిగి డాక్టర్ ను సంప్రదించాలని కోరారు.ఈ సందర్బంగా దేదీప్య,పాఠశాల కరస్పాండెంట్ రంగారావు మాట్లాడుతూ మా దేదీప్య పాఠశాలలో పేద విద్యార్థులు చదువుతున్నారని వారికి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించాలని,జగదీష్ కంటి ఆసుపత్రి డాక్టర్ పెద్ది సంతోష్ ను సంప్రదించగా వెంటనే మానవత దృక్పథంతో ముందుకు వచ్చి పాఠశాలలో క్యాంపు నిర్వహించి 150మంది, విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి,ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చెప్పిన వెంటనే ముందుకు వచ్చి పేద విద్యార్థులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి మందులు అద్దాలు పంపిణీ చేసిన డాక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సిబ్బంది,మమత గణేష్,మరియు పాఠశాల సిబ్బంది,భవాని,జ్యోతి నాజియా ఫాతిమా,హేమ వీర నాగేందర్,తదితరులు పాల్గొన్నారు



## భీమలింగం కాల్వపై నూతన బ్రిడ్జి సైడ్ గోడల నిర్మాణాన్ని చేపట్టాలి

వలిగొండ ఆగస్టు 21 ప్రజా జ్యోతి
వలిగొండ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ కాలనీ మీదుగా వెళు తున్న భీమ లింగం కాల్వపై నూతన బ్రిడ్జిలను,ఇరువైపులా గోడలను వెంటనే నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలు ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించాలని, అదేవిధంగా సాయి నగర్ కాలనీ నుండి మార్కెట్



యార్డు చివరి వరకు కాల్వకి ఇరువైపులా గోడలను నియమించాలని కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కాకును వెంటనే తొలగించాలని భీమ లింగం కాల్వ కల్వర్టులను స్థానిక ఎమ్మెల్యే వెంటనే సందర్శించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ చేపట్టిన పోరుబాటలో భాగంగా స్థానిక సాయి నగర్ కాలనీ మీదుగా వెళుతున్న భీమ లింగం కాల్వ కల్వర్టులను సిపిఎం పట్టణ మండల కమిటీ నాయకులతో కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో భీమ లింగం కాల్వ కల్వర్టులపై నూతన బ్రిడ్జిలను, సైడ్ గోడలను నిర్మించడానికి 5కోట్ల నిధులు కేటాయించి కేవలం ఒకవైపు మాత్రమే గోడను కొద్దిమేరకు నిర్మించి వదిలేసారని మరొకవైపు ఇరువైపులా గోడ లేకపోవడంతో స్థానిక మార్కెట్ యార్డు ప్రహరీ గోడ కు తాకుతూ భీమలింగం కాలువ నీళ్ళు వెళ్లడం వల్ల ప్రహరీ గోడ కూలిపోయే ప్రమాదం ఉందని బ్రిడ్జిలు పురాతనం కావడంతో ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితులు ఉన్నాయని మరొకవైపు ఈ బ్రిడ్జిలపై సైడ్ గోడలు లేకపోవడం వల్ల అధిక వర్షాలు వచ్చినప్పుడు నీటి ప్రవాహం కనిపియ్యకపోవడం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయన్నారు. ఈ విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారుల తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతుందని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి గోడల నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానికులుగా ఉన్న భువనగిరి శాసనసభ్యులు వెంటనే ఈ కాలువను పరిశీలించాలని కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగించేందుకు ఇరువైపులా గోడల నిర్మాణం చేసేందుకు నూతన బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు కేటాయించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,శీలం ఇందిర, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలి

### సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు

మిర్యాలగూడ, ఆగస్టు 22,( ప్రజాజ్యోతి ): పేద ప్రజలు నివసించే స్లమ్ ఏరియాలలో మౌలిక వసతులు లేక పేదలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని తక్షణమే అధికారులు సమస్యలనుపరి ష్కరించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు డిమాండ్ చేశారు.

సిపిఎం అధ్యయన కార్యక్రమంలో భాగంగా శుక్రవారంపట్టణం లోని ప్రకాష్ నగర్ పాత కమ్యూనిటీ హాల్ కాల్వ కట్ట వద్ద ఉన్న ఇండ్ల వద్దకు వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రకాష్ నగర్ లో అత్యధిక పేద ప్రజలు నివసిస్తున్నా రని, నిత్యం కూలి పనులు చేసుకుంటూకుటుంబాలనుపోషించుకుం టున్నారన్నారు.ఈ ప్రాంతాలలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయని అకాల వర్షాల కారణంగా గుంతల్లో వర్షపు నీరు చేరి కాలనీ ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నా రు. వీధి దీపాలు వెలగక అందాకారంలో కాలం వెలదీస్తున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పన కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంతల మయం గా ఉన్న రోడ్లలను వెంటనే పూడ్చాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దేశిరాం నాయక్, నిరంజన్, కుంచం లింగయ్య, కంచర్ల ఊర్మిళ, వెంకటయ్య, సుకన్య, శిల్పా, లక్ష్మమ్మ, అంజయ్య, మేకల కాశమ్మా, రాజీలు, యాదమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




# మార్వాడి హటావో తెలంగాణ బచావో

మల్లేపల్లి, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి): కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో మార్వాడి హటావో తెలంగాణ బచావో జేఏసీ పిలుపుమేరకు కొండమల్లేపల్లి వ్యాపార సంఘ నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ గో బ్యాక్ మార్వాడి పిలుపుమేరకు వివిధ వర్తక సంఘ నాయకులు బంద్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . గో బ్యాక్ మార్వాడి నినాదం ద్వారా తెలంగాణ ప్రజల వ్యాపారాన్ని వ్యాపారంగాన్ని ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు మాత్రమే గో బ్యాక్ మార్వాడి మార్వాడి అని అన్నారు. తెలంగాణ వ్యాపార సంఘం నాయకులు మాట్లాడుతూ వాళ్ళు తెలంగాణ ప్రాంతంలో నివసిస్తూ తెలంగాణ ప్రాంత ప్రజల యొక్క సొమ్మును వాళ్ల రాష్ట్రానికి తరలిస్తూ నకిలీ నాణ్యతలేని వస్తువులను విక్రయిస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తూ మదమెక్కిన మాటలతో సామాన్య ప్రజలను చులకనాగా చూడడమే కాకుండా వాళ్లపై ప్రశ్నిస్తే దాడులకు కొన్నిచోట్ల దిగుతున్నారు .అది కాకుండా తెలంగాణ ప్రజలను వ్యాపారస్తులను తాగుబోతులంటూ తిరుగుబోతులంటూ హేళనగా మాట్లాడుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుల పట్ల అండగా నిలిచి తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు విద్యావంతులు ఆలోచన మేరకు గో బ్యాక్ మార్వాడి అన్న నినాదానికి ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండ జిల్లాలో కొండమల్లేపల్లి పట్టణంలో నిరసనను వ్యాపార సంఘాలు వివిధ కుల వృత్తుల వాళ్ళు తమ యొక్క వ్యాపారాన్ని తన కులవృత్తులను కాపాడుకోవడానికి ఈ యొక్క నిరసనల ద్వారా గో బ్యాక్ నినాదంతో దానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మల్లెపల్లి పట్టణ కేంద్రంలో అన్ని వ్యాపార సంఘాల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్ నిర్వహించి మద్దతుగా ప్రకటించారు.



## నూతన గ్రామపంచాయతీకి భూమి పూజ చేసిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల





**బీర్కూర్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** పనుల జాతరలో ప్రారంభోత్సవం లో భాగంగా బీర్కూరు మండలంలోని సాంబపూర్ గ్రామంలో నూతనంగా గ్రామపంచాయతీ బిల్డింగ్ కొరకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగ గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తండాలకు గ్రామపంచాయతీలుగా చేయడం అభినందనీయం అన్నారు . ఇకనుండి మీ గ్రామములో ప్రతి పని మీ గ్రామపంచాయతీ ద్వారా మీరే చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల, వైస్ చైర్మన్ రాములు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, నాయకులు శశికాంత్, కాంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, మోహన్, హన్మడ్లు, రాంజీ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేట మండల కేంద్రంలో పనుల జాతర



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 22** బీబీపేట మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పనుల జాతర కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రారంభించబడింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ బీబీపేట మండలానికు సంబంధించి శివరాంరెడ్డి పల్లి గ్రామపంచాయతీ భవనముకు 20 లక్షలు మరియు బిబిపేట్ 7 సెంటర్ అంగన్వాడి భవనము మరియు తుజాల్పూర్ అంగన్వాడి భవనము ఒక్కొక్క అంగన్వాడి భవనానికి 12 లక్షల రూపాయలు చొప్పున మొత్తం 24 లక్షలు మంజూరు చేయబడినవి. అలాగే 16 కాటిల్ షెడ్లు 15,33,000 అలాగే మ్యాజిక్ షోకేస్ 65 రూపాయలు 4,55000 హార్టికల్చర్ కింద 7 పనులకు గాను రూపాయలు 8,54,000 మొత్తం బిబిపేట మండలానికి 91 పనులు గాను రూపాయలు 72 లక్షల 42,000 పనుల జాతర కింద మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీఓ అబ్బా గౌడ్, ఈసీ తిరుపతి, ఏపీఎంఐకెపి శ్రీనివాస్, అంగన్వాడి సూపర్వైజర్ శోభ, బిబిపేట్ పంచాయతీ సెక్రటరీ రమేష్ కుమార్, కారోబార్ సిద్ధరాములు, మరియు వివిధ గ్రామాల సెక్రటరీలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పనుల జాతరతో గుణాత్మక మార్పు: ఎంపీడీవో





**భిక్కనూరు ఆగస్టు 22( ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పనుల జాతర కార్యక్రమం శుక్రవారం రోజు ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భాగంగా భిక్కనూరు పట్టణంలో రెండు అంగన్వాడీ కేంద్రాల శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా అంతంపల్లిలో గత సంవత్సరం మంజూరైన కోళ్ల ఫారం షెడ్డు ను ఈరోజు పనుల జాతర కార్యక్రమం ద్వారా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. ఈ యొక్క కార్యక్రమం ద్వారా మండలం లో గుణాత్మక మార్పులు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్‌టీఐ ఆధ్వర్యంలో బీబీపేట తాసీల్దారుకు శాలువాతో ఘన సన్మానం



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 22** బిబిపేట మండల కేంద్రంలో నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన, ఎస్. గంగసాగర్ ను, బిబిపేట మండల ఆర్టిఐ మండల అధ్యక్షులు, ఎం. నాంపల్లి, కార్యదర్శి పండ్ల హనుమంతు, తాసిల్దార్ కార్యాలయంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఆర్ టి ఐ. బిబిపేట కమిటీ ఇలా సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండల అధ్యక్షులు నాంపల్లి మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అంకితభావంతో పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో మండల కార్యదర్శి పండ్ల హనుమంతు, సీనియర్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి, ఏ. రాణి. సిహెచ్.శ్రీలత, రికార్డు అసిస్టెంట్ రాజు, భాస్కర్, సిబ్బంది శ్రీకాంత్, అందే రాజయ్య, బాలరాజు రాజయ్య,రామచంద్రం, లింగం లతోపాటు, కమిటీ కార్యవర్గం పాల్గొనడం జరిగింది.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 22.** బాన్సువాడ మున్సిపల్ పరిధిలో ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపుమేరకు పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి పాత బాన్సువాడకు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని, ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు వాటర్ ఫిల్టర్ బెడ్ మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరా అందించాలన్నారు. పట్టణంలో కోతులు, కుక్కలు, దోమల బెడద వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పైడిమల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు తుప్తి ప్రసాద నాయకులు చిదుర సాయిలు, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిఅందే చిరంజీవి, ఉమేష్ ఓబీసీ జిల్లా కార్యదర్శి చీకట్ల రాజు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ రామకృష్ణ అనిల్ బిజెపి నాయకులు భాస్కర్ రెడ్డి, గంగారం, శ్రీకాంత్ శంకర్ భూమేష్ సాయి రెడ్డి, అంజయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో కాంగ్రెస్ యువనేత ఎండి గౌస్ పాషా

### - పార్టీ అంటే ప్రాణం ప్రజల్లో అభిమానం



**బాన్సువాడ ఆర్ సి ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** ప్రజలకు చేరువవుతూ, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి గౌస్ పాషా సామాజిక సేవలో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సూచనలు, సలహాలతో ఆయన పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. పట్టణంలోని 13వ వార్డులో గౌస్ పాషా పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలపై దృష్టి సారించారు. ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేస్తూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. అదే సమయంలో క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో కాలనీ వీధులను శుభ్రంగా ఉంచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకుంటూ వృద్ధులకు, విధవులకు పింఛన్లు అందించేందుకు సహకరిస్తున్నారు. రేషన్ కార్డులు రాక ఇబ్బందులు పడుతున్న అర్హులైన కుటుంబాలకు అధికారుల ద్వారా రేషన్ కార్డులు అందేలా కృషి చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఎల్లయ్య చెరువు చెత్తతో నిండిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. చెరువు నుంచి దుర్వాసన వ్యాపించడంతో సమస్య మరింత ఎక్కువైంది. ఈ అంశంపై స్పందించిన గౌస్ పాషా, చెరువు కట్టను శుభ్రం చేయించేలా చర్యలు చేపట్టారు. ఎండి గౌస్ పాషా చేపడుతున్న ప్రజా కార్యక్రమాలను స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా వెంటనే స్పందించి పరిష్కారం చూపడంలో ఆయన ముందుంటారని కాలనీవాసులు తెలిపారు. కాలనీల్లో పచ్చదనం పెంచి పరిశుభ్రతకు కృషి చేస్తూ, ప్రజాయోపకార పనులను ధ్యేయంగా మలుచుకొని సమాజానికి సేవ చేయడమే తన లక్ష్యమని గౌస్ పాషా స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో బిక్కనూరు విద్యార్థులు



**భిక్కనూరు ఆగస్టు 22( ప్రజా జ్యోతి)** కామారెడ్డిలో జరిగినటువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో భిక్కనూర్ కి చెందిన, నందిని అండర్ 14 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగా, అండర్ 16( 600) మీటర్ల విభాగంలో నిరీక్షణ సిల్వర్ మెడల్ సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపి కావడం జరిగిందని కోచ్ భరత్ రాజ్ తెలియజేశారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**బిక్కనూరు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కుమారుడు ఇలియాస్ జన్మదిన వేడుకల సందర్భంగా భిక్కనూరు మండలంలోని ఈ ఇసనపల్లి గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, అదేవిధంగా రాజకీయాలలో చురుకుగా పాల్గొని తండ్రికి తగ్గ తనయుడిగా ఎదగాలని కోరాడు.

## పల్లెల్లో షురూరైనా పనుల జాతర



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 22.** బాన్సువాడ మండలంలోని పనుల జాతర కార్యక్రమాము లో బోర్లం గ్రామంలోని ఎల్లమ్మ కాలనీలో నూతనంగా నిర్మించే సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్ జిల్లా యువజన అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎజాస్, శ్రీనివాస్ రెడ్డి, నర్సన్న, సతీష్ గౌడ్, సయ్యద్ మన్సూర్ తదితరులు నాయకులూ పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి బాల్

## బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

**కమ్మర్ పల్లి ఆగస్టు 22,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలంలోని చౌటుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి కల్లెడ నగేష్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన బి ప్రణవి, ఎన్ శ్రీనిధిలు, ఈ నెల 23 నుండి ఆసిఫాబాద్ జిల్లా గౌహతీ లో జరగనున్న 71వ రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లా జట్టుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థినిలను మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ఆంధ్రయతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని సూచించారు.

## నాగపూర్‌లో పనుల జాతర

**కమ్మర్‌పల్లి ఆగస్ట్ 22,ప్రజా జ్యోతి.** పనుల జాతర లో భాగంగా కమ్మర్ పల్లి మండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పొందిన లబ్ధిదారుని ఇంటిలో ఇంకుడు గుంతకు ముగ్గులు పోసే కార్యక్రమంచేపట్టినట్లు ఎంపీడీఓ రాజా శ్రీనివాస్, తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో చైర్మన్ పాలేపు నర్సయ్య, ఏపీవో సదా శివ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్థాయి మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమంకు శ్రీకారం: కార్యదర్శి





**భిక్కనూరు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ లో శుక్రవారం ఉదయం 11 గంటలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశువుల షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మరియు గ్రామ సభ నిర్వహించి గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థల సేకరణ కోసం మాట్లాడడం జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీ నిర్మాణం కోసం 20 లక్షల రూపాయల మంజూరు చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అఖిల ప్రియ మాట్లాడుతూ... గ్రామీణ అభివృద్ధి తోనే జాతీయ అభివృద్ధి సాధ్యమవుతుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కమ్మర్‌పల్లిలో పనుల జాతర ప్రారంభం

**కమ్మర్‌పల్లి ఆగస్టు 22,ప్రజా జ్యోతి** పనుల జాతర లో భాగంగా కమ్మర్ పల్లి మండలంలోని కమ్మర్ పల్లి గ్రామపంచాయతీలో నూతనంగా కట్టుకున్న గృహంలో ఇంకుడు గుంతకు ముగ్గులు పోసే కార్యక్రమం చెప్పటినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ నర్సయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఏపీవో సదా శివ్, పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ రమ, గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ మండలి శాంతి సమావేశం



**కమ్మర్‌పల్లి ఆగస్టు 22,ప్రజా జ్యోతి** కమ్మర్ పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయక చవితి పండుగ శాంతి భద్రతల నిర్వహణ నిమిత్తం పీస్ కమిటీ సమావేశం నిర్వహించిన్నట్లు ఎస్ ఐ అనిల్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎం ర్ ఓ %+%.ప్రసాద్, ఎంపీడీఓ. చింత రాజ శ్రీనివాస్, కరెంట్ ఏఈ అన్నయ, మెడికల్ ఆఫీసర్ నరసింహ స్వామి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మండలం లోని అన్ని గ్రామాల కి చెందిన గణేష్ మండళ్ల నిర్వాహకులు పాల్గొన్నారు. భారీ విగ్రహాలను తరలించే సమయం లో కరెంట్ వైర్ల విషయం లో తగు జాగ్రత్తలు పాటించాలి, మండపం స్టేజి ని పకడ్బంధీగా ఏర్పాటు చేసి ఎలాంటి ఆపశృతికి తావివ్వకుండా చూసుకోవాలి, పండుగను సఖ్యతా వాతావరణంలో, శాంతి భద్రతలతో నిర్వహించుకోవాలని సూచించారు. అలాగే పండుగ సమయంలో మద్యం సేవించడం, డీజే సౌండ్ వ్యవస్థలు ఉపయోగించడం, రాత్రి వేళల్లో అధిక శబ్దం చేయడం, రోడ్లపై రవాణాకు అంతరాయం కలిగించడం వంటి కార్యకలాపాలు చేయరాదని సూచించారు. పోలీసులు ప్రజలందరిని సహకరించి పండుగను సాఫీగా, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సుమారు 350 మంది కి పైగా పాల్గొన్నారు.

## కోన సముందర్‌లో పనుల జాతర



**కమ్మర్ పల్లి ఆగస్టు 22,( ప్రజా జ్యోతి)** కమ్మర్పల్లి మండలం కోన సముందర్ గ్రామంలో ఇందిరమ్మ పథకంలోని ఇండ్లు మంజూరు పొందిన లబ్ధిదారుల తో కలిసి ఏపీవో ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఇంకుడు గుంతలు త్రవ్వడం, ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాలు, పనులు జాతర ను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల ప్రారంభోత్సవం, అలాగే కొత్తగా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించారు. ఏపీవో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సదాశివ గ్రామపంచాయతీ కార్యదర్శి బట్టు శీను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ జంగిటి గోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైడి శ్రీనివాస్, పేరం సుధాకర్,బట్టల సతీష్, సందీప్, ఏఎన్ఎం, అమృత ఆశా వర్కర్లు ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు కారోబార్ మోహన్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొని పనుల జాతరలో భాగమయ్యారు.

## అమీర్‌నగర్‌లో పామాయిల్ సాగు కార్యక్రమం



**కమ్మర్‌పల్లి ఆగస్టు 22, ( ప్రజాజ్యోతి)** కమ్మర్పల్లి మండలం అమీర్‌నగర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం పామాయిల్ సాగు కార్యక్రమాన్ని అగ్రికల్చర్ ఆఫీసర్ శ్యామ్, హెచ్ ఈ ఓ. సుధీర్, క్లస్టర్ ఆఫీసర్, నాగేష్ గౌడ, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు పామాయిల్ పంట ప్రాముఖ్యతను వివరిస్తూ ఆధునిక పద్ధతులు, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై వివరించారు. పామాయిల్ పంటతో రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూరుతాయని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు. అలాగే పామాయిల్ సాగు ద్వారా భవిష్యత్తులో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధికారులు రైతులు పామాయిల్ సాగుపై ఆసక్తి చూపాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## చిన్నకోడూరు మండల కేంద్రంకు రైల్వే స్టేషన్ మంజూరు

– హరీష్‌రావు కోరిక మేరకు గతంలో కేంద్ర మంత్రిని కల్సిన బిఆర్ఎస్ ఎంపీలు



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 22** సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల కేంద్రం లో రైల్వే స్టేషన్ ఏర్పాటు కు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ గారు బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ వద్ది రాజు రవిచంద్ర గారికి ఉత్తరం వ్రాసారు.. ఇటీవలె మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సూచన మేరకు కేంద్ర మంత్రి ని బిఆర్ఎస్ ఎంపీల బృందం కలసి కొత్తపల్లి మనోహరబాద్ రైల్వే లైన్ లో భాగంగా సిద్దిపేట వరకు రైలు ప్రారంభం అయింది.. సిరిసిల్ల వరకు రైల్వే లైన్ ముమ్మరంగ సాగుతుందని ఈ నేపథ్యంలో చిన్నకోడూరు మండల కేంద్రం లో వాణిజ్య వ్యాపారాలు.. ఇతర జిల్లాలకు రాకపోకలు ఉంటాయని చిన్నకోడూరు లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ మేరకు గురువారం బి ఆర్ ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చిన్నకోడూరు లో రైల్వే స్టేషన్ మంజూరు చేస్తూనట్లు నిర్ణయం తీసుకున్నట్టు ఉత్తరం వ్రాసారు. హరీష్ రావు చిన్నకోడూరు లో స్టేషన్ ఏర్పాటు చేస్తా అనే కోరిక కృషి ఫలించింది.. నిన్న రైల్వే ట్రయిల్ రన్ సక్సెస్ కావడం.. నేడు రైల్వే స్టేషన్ మంజూరు కు నిర్ణయం తీసుకోవం పట్ల చిన్నకోడూరు మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర,సొసైటీ చైర్మన్ లు కనకరాజు, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు ఇట్టబోయిన శ్రీనివాస్ పార్టీ నాయకులు అబ్బి రెడ్డి, భూమిరెడ్డి, జంగిటి శ్రీనివాస్, మెడికాయల వెంకటేశం, కొండం రవీందర్, కాల్వ ఎల్లయ్య, సాదక్ , సూరగోని రవి, దుర్గరెడ్డి, రాజిరెడ్డి, వైకుంఠం, మధుసూదన్ రెడ్డి, %దీ=ాం% అధ్యక్షులు గుజ్జ రాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భానుచందర్, %దీ=ాా% మండల ప్రధాన కార్యదర్శి మన్నే ఆనంద్, యువ నాయకులు మిట్టపల్లి సుధాకర్, కొలను రఘ వర్మ, మిట్టపల్లి గణేష్, పెసరు భాస్కర్, ఏ.రాజయ్య, జానకి చందు, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



**రాయపోల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన భాస్కర్ రెడ్డి పదవి కాలం పూర్తి కావడంతో సంవత్సరం కాలం నుండి ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా నాగరాజులు నియమించారు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన నాగరాజు స్థానంలో. చేర్యాల మండలంలో పనిచేసిన వెంకటేశ్వర్లు రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శుక్రవారం తన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉపాధ్యాయుల సహకారం తో రానున్న పదవ తరగతి పరీక్షలో 100% ఉత్తీర్ణత సాధించే విధంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. అందరి సహకారంతో పాఠశాల అభివృద్ధితోపాటు చదువులు ముందుండి జిల్లాలో రాయపోల్ ఉన్నత పాఠశాలను ఆదర్శంగా ఉండే విధంగా చర్య తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## రాంసాగర్‌లో పనుల జాతర కార్యక్రమం ప్రారంభం



**రాయపోల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో శుక్రవారం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో "పనుల జాతరలో" భాగంగా రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేయడం అదేవిధంగా చెట్లను ఇంటింటికి పంచి నాటించడం జరిగింది. ఇంటింటికి తిరిగి ఆరోగ్యం సర్వే ద్వారా ఫీవర్ సర్వే ద్వారా గుర్తించారు. వారిని రాయపాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి రక్త పరీక్షలు చేపించడం జరిగిందని అన్నారు. ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రైడే ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రామ్ సాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఆశా కార్యకర్తలు గిరిజ, సుకన్య, మరియు విలేజ్ శానిటేషన్ సిబ్బంది సుజాత, ఎల్లమ్మ, నర్సింలు, యాదగిరి, గారికి సన్మానించడం జరిగింది గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### శ్రీ మహంకాళి దేవాలయంలో
## సామూహిక కుంకుమార్చన కార్యక్రమం



**నంగునూరు( ప్రజా జ్యోతి)** తిమ్మాయిపల్లి గ్రామంలో రెడ్డి సంఘం, మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి అమ్మ వారి ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో సామూహిక కుంకుమార్చన, అన్నదాన%శీ% కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి శుక్రవారం రోజు అమ్మవారి కుంకుమ పూజ, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారు ఆశీస్సులు ఎల్లవేళల మా గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మహిళలురెడ్డి సంఘ సభ్యులు, మహంకాళి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మంచినీటి డిస్పెన్సర్ అందించిన పూర్వ విద్యార్థులు



**నంగునూరు( ప్రజా జ్యోతి )** నంగునూరు లో కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు శుక్రవారం తాగునీటి డిస్పెన్సర్ తో పాటు పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారు. 1984-85 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు గత నెల 27వ తేదీన నలభై వసంతాల వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు పాద పూజ నిర్వహించారు. తమకు చదువు చెప్పి చనిపోయిన గురువులతో పాటు, తమతో చదువుకుని మరణించిన విద్యార్థుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకార్థం పాఠశాలకు 1984-85 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంచినీటి డిస్పెన్సర్ ను పాఠశాలకు తీసుకెళ్లి అందించారు. పాఠశాల గ్రంథాలయానికి ఆక్స్ ఫోర్డ్ అడ్వాన్స్ డిక్షనరీ, శంకరనారాయణ డిక్షనరీలు, ఇంగ్లీష్, హిందీ, తెలుగు త్రిభాషా డిక్షనరీ, రెన్ అండ్ మార్టిన్ ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, ఆర్ ఎస్ అగర్వాల్ వెర్బల్ నాన్ వెర్బల్ రీజనింగ్, ఆర్ ఎస్ అగర్వాల్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ పుస్తకాలు, స్పెక్ట్రమ్ మోడర్న్ ఇండియన్ హిస్టరీ, తెలుగు అకాడమీ సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకాలను శుక్రవారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సోషల్ మీడియాలో వృథా చేయకుండా పుస్తకాలను చదవడానికి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కత్తుల లక్ష్మారెడ్డి, పాతూరి శ్రీనివాసరెడ్డి, వెంకయ్యగారి ధర్మారెడ్డి, గాడిపల్లి రవీందర్ రెడ్డి,బొజ్జ సత్యనారాయణ, యాంసాని వెంకట సురేశ్ కుమార్, దేవులపల్లి పరశు రాములు, దాసరి రాజయ్య, వలపురెడ్డి మల్లారెడ్డి, బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి, కత్తుల మల్లారెడ్డి, పాలెపు నర్సింలు, తాళ్ళ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, కన్యాలాల్, కొత్తపల్లి రవి, నగేశ్, అంబిక, వంశీకృష్ణ, రాంగోపాల్ రెడ్డి, రాజమౌళి, గణేశ్ పాల్గొన్నారు

# రైతులకు తప్పని యూరియా కష్టాలు

– లోడ్ వచ్చినా రైతులకు మళ్లీ నిరాశే – ఒక్కలోడ్ ఎటూ సరిపోదంటూ అన్నదాతల ఆవేదన





**రాయపోల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి :** యూరియా కోసం ఆరు రోజులుగా ఎదురుచూస్తున్న రైతులకు మళ్లీ నిరాశే ఎదురైంది. శుక్రవారం సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి లారీ యూరియా లోడ్ మాత్రమే రావడంతో ఉదయమే అక్కడికి చేరుకున్న రైతులు తీవ్ర నిరాశ చెందారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఆరు రోజులుగా యూరియా కోసం తిరుగుతున్నామని, ఇప్పుడు ఒక్క లోడ్ రావడంతో అది ఎవరికి పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. మొక్కజొన్న, పత్తి, వరి పంటలకు ఇప్పుడు యూరియా వేయకుంటే దిగుబడులపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. యూరియా లోడ్ రావడంతో దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయం వద్ద టోకెన్ల కోసం రైతాంగం నానా ఇబ్బందులు పడ్డారు. ఒక రైతుకు రెండు బస్తాలు ఇవ్వడం వలన తమకు ఎలా సరిపోతుందని రైతులు ప్రశ్నించారు. రైతు వేదిక కార్యాలయం లో టోకెన్లు ఇస్తే సొసైటీలో యూరియా ఇస్తున్నారని అక్కడికి ఇక్కడికి కిలోమీటర్ పొడవున నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం వలన రైతులకు కావాల్సిన యూరియా అందడం లేదని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయాలని మండలంలోని పలు గ్రామాల రైతులు డిమాండ్ చేశారు. యూరియా దొరకకపోవడంతో చాలామంది రైతులు స్వగ్రామలకు నిరాశతో వెళ్లిపోయారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి గ్రామాల్లో తిరిగే హక్కు లేదని రైతులు అన్నారు వెంటనే రైతులకు యూరియాను ప్రభుత్వం అందించాలని అన్నారు.

### నూతన గ్రామపంచాయతీకి
## నిధులు మంజూరు చేసిన పట్ల హర్షం



**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 22** సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కమ్మర్లపల్లి నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మాజీ సర్పంచ్ కాల్వ ఎల్లయ్య.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే కమ్మర్లపల్లి నూతన గ్రామపంచాయతీగా ఏర్పడిందని అన్నారు నూతన గ్రామపంచాయతీ ఏర్పడడంతో పరిపాలన ప్రజలకు అందించడానికి అధికారులకు ఎంతో వీలుగా ఉంటుందన్నారు గ్రామపంచాయతీ ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ వహించి, నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## మండల స్థాయి అండర్ 14 అండర్ 17 ఎస్‌జి ఎఫ్ గేమ్స్

– మండల స్థాయిలో ఎస్‌జిఎఫ్ ఆటల పోటీలను ఘనంగా నిర్వహించాలి
– ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి




**రాయపోల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి.** రాయపోల్ మండల కేంద్రంలోని ఎస్ జి ఎఫ్ మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో ఆర్డినేషన్ సమావేశం శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలోని ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాయపోల్ మండల విద్యాధికారి ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ సమావేశం మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ గేమ్స్ విజయవంతంగా నిర్వహించాలని విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందించాలని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండల స్థాయిలో నిర్వహించే ఎస్ జి ఎఫ్ గేమ్స్ అండర్ 14 మరియు అండర్ 17 కేటగిరీలుగా సెప్టెంబర్ 1, 2 తేదీలలో ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ ఆటలు నిర్వహించడం జరుగుతుంది ఎస్ జి ఎఫ్ క్రీడల వివరాల కోసం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిడి గోవర్ధన్ రెడ్డి9866504089 నీ సంప్రదించాలని తెలిపారు. అండర్ -14,అండర్ -17 బాల బాలికలు అందరూ పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు నాగరాజు పీడీలు పావని హనీఫ్ రాము మమత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

– సంగాయపల్లి, రుద్దారు గ్రామాలలో పలు పనులు ప్రారంభం



**చిన్నశంకరంపేట (ప్రజాజ్యోతి)** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిన్న శంకరంపేట మండలంలోని సంగాయపల్లి, రుద్రారం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు మండల ఆఫీసర్ వెంకటయ్య ఎంపీడీవో దామోదర్ తో కలిసి ప్రారంభించారు. సంగయ్య పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద మణెమ్మ మూడు లక్షల రూపాయలతో నిర్మించుకున్న వేయి కెపాసిటీల పౌల్ట్రీ షెడ్, వృద్దులను గ్రామంలో పశువుల పాకను ప్రారంభించారు. అలాగే సంగాయపల్లిలో ఉపాధి హామీ పనుల కింద ఎక్కువ పడిందనాలు పనిచేసిన వారిని ఎంపిడబ్ల్యూఎస్ వర్కర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీవో దామోదర్, ఏపీవో రాజ్ కుమార్, టి ఏపిఎస్ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## యూరియా పట్ల ఆందోళన వద్దు

– అందుబాటులో సరిపడ యూరియా – ఏవో దీపిక, ఆంజనేయులు గౌడ్





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని, యూరియా కొరత లేకుండా సరిపడ పంపిణీ చేయడం జరుగుతుందని ఏవో దీపిక ,జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ లోని పిఎసిఎస్ గోదాంకు 555 మెట్రిక్ టన్నుల యూరియా రావడంతో రైతులు గుంపులుగా ఎగబడ్డారు. దీంతో సమాచారం మేరకు పోలీసులు గోదాంకు చేరుకోగా వారి పర్యవేక్షణలో 445 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు ఏవో దీపిక తెలిపారు.

**సరిపడ యూరియా అందుతుంది**

రైతన్నలకు సరిపడా యూనియన్ అందుతుందని ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. యూరియా కొరత ఏర్పడకుండా జిల్లా కలెక్టర్‌తో చరవాణిలో సంభవించి తక్షణమే అన్ని కేంద్రాలకు యూరియా సరఫరా చేసే విధంగా చూడాలని కోరారు. యూరియా అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టంగా తెలిపారు. రైతులకు ఎలాంటి ఆందోళన వద్దని సూచించారు.

### వినాయక ఉత్సవాలను
## ప్రశాంతంగా నిర్వహించాలి

– గణేష్ ఉత్సవాలకు డిజేలకు అనుమతి లేదు
– తూప్రాన్ సిఐ రంగాకృష్ణ

**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 22** నవరాత్రి ఉత్సవాలకు డీజే అనుమతి పూర్తిగా నిషేధించామని తుఫాన్ సీఐ రంగాకృష్ణ అన్నారు.అనంతరం




సిఐ మాట్లాడుతూ తూప్రాన్ సర్కిల్ పరిధిలోని వెల్దుర్తి, శివంపేట్, తూప్రాన్ మండల పరిధిలోని గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు స్థానిక పోలీస్ సూచనలు పాటిస్తూ శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు డీజే లకు అనుమతి లేదని, కులమతాలకు అతీతంగా భక్తి భవనతో ఉత్సవాలు నిర్వహించుకోవాలని పలు సూచనలు చేశారు. వినాయక మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పోలీసుల అనుమతి పత్రం పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.మండపాల వద్ద పేకాట మద్యం సేవించడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. సరైన మండపాల నిర్మాణం కోసం విద్యుత్ ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## ఈనెల 23న ఇందిరా పార్క్ మహా ధర్నాను విజయవంతం చేయండి

– సిపిఎస్ సహా అధ్యక్షుడు కర్రోళ్ల దేవయ్య

**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** ఈనెల 23న హైదరాబాదులోని సెప్టెంబర్ 1న హిందూపురం వద్ద మహాధర్నా తలపెట్టినట్లు సిపిఎస్



సహా అధ్యక్షుడు కర్రల దేవయ్య గురువారం చిన్న శంకరంపేటకు వచ్చిన సందర్భంలో స్థానిక విలేకరుల సమావేశంలో తెలిపారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్యాహ దినం పాటిస్తున్నట్లు ఇప్పటికే మహా దాన పోస్టులను విడుదల చేసినట్లు తెలిపారు. సిపిఎస్ భూతాన్ని తరిమి కొట్టాలంటే ప్రతి ఉపాధ్యాయుడు మహా ధర్నానకు భారీ సంఖ్యలో హాజరై మన ఐక్యతా భావం చూపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## వెంకటేశం జ్ఞాపకార్థం విద్యార్థులకు టిఫిన్ బాక్సుల పంపిణీ



**చిన్నశంకరంపేట(ప్రజాజ్యోతి)** దివంగత కొత్త వెంకటేశం రిటైర్డ్ టీచర్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి కొత్త రత్నమ్మ కుమారులు కొత్త వెంకట సత్యనారాయణ, కొత్త నరేష్ లు శుక్రవారం మండల పరిధి ప్రాథమిక పాఠశాల మల్లుపల్లిలో విద్యార్థిని విద్యార్థులకు టిఫిన్ బాక్సులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, నాన్న అమ్మ జ్ఞాపకార్థం మునుముందు పాఠశాలకు కావలసిన బోధనోపకణాలను మౌలిక వసతులను తమ వంతు సహాయంగా కృషి చేస్తామని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని కొత్త నరేష్ కొత్త సత్యనారాయణ లు అన్నారు.

## తారానగర్ తుల్జా భవాని అమ్మవారికి ఆకుపచ్చ నిమ్మకాయల దండలతో అలంకరణ

– చివరి అయిదవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి 108 రకాల వంటకాలతో నైవేద్యం

– చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణీత్ కుమార్ శర్మ





**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని లింగంపల్లి తారా నగర్‌లో ఉన్న అత్యంత శక్తివంత మైన శ్రీ శ్రీ శ్రీ తుల్జా భవాని అమ్మ వారికి శ్రావణ ఐదవ,చివరి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు మాడుగుల ప్రణీత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మ వారిని ఆకుపచ్చ నిమ్మ కాయలతో అతి సుందరంగా గా అలంకరించారు, అదేవిధంగా భక్తులు 108 రకాల వంటకాలతో అమ్మ వారికి నైవేద్యంగా భక్తిశ్రద్ధలతో సమర్పించారు.ఆ తర్వాత ఆ నైవేద్యాన్ని అమ్మవారిని దర్శించడానికి వచ్చిన అందరు భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.ఈ ఐదు శుక్రవారాల్లో అమ్మవారికి సమర్పించిన గాజులు పసుపు కుంకుమ ప్రసాదంగా ఆలయానికి వచ్చిన మహిళా ముత్తైదువులకు వాయినంగా ఆలయ పూజారి ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చారు,దాదాపు ఇప్పటివరకు 2000 మంది అమ్మ వారి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని అమ్మ వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. భక్తులు తీసుకువచ్చిన రెండు క్వింటాళ్ల ఆకుపచ్చ నిమ్మ కాయలను ఆలయ భక్త బృందం అమ్మ వారి స్తోత్రాలను పారాయణం చేస్తూ దండలు, దండలుగా తయారుచేసి అమ్మ వారి సేవలో తరించిపోయారు. శుక్రవారం ఉదయాన్నే అర్చకులు మాడుగుల ప్రణీత్ కుమార్ శర్మ 4 గంటలకే ఆలయానికి వచ్చి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి ఆకుపచ్చ నిమ్మకాయల దండలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇవి అన్ని చేయటానికి ఆలయ పూజారి మహిళా భక్తులు చాలా కృషి చేశారు. ఆలయ కమిట్ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ సభ్యులు శేరిలింగంపల్లి వాసులు, తారా నగర్, చందానగర్, లింగంపల్లి ,అశోక్ నగర్, గంగారం, ఈ గ్రామాలే కాకుండా వేరే గ్రామాల నుండి కూడా అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొన్న బీజేపీ నేతలు అరెస్టు

– అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి సెక్రటేరియట్ ముట్టడిజసందర్భంగా చలో సెక్రటేరియట్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఇచ్చిన పిలుపుమేరకు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, రాష్ట్ర స్ సి మోర్చా అధికార ప్రతినిధి దాసు నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత యువ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కొ-కన్వీనర్ శ్యామ్ కిరణ్ రెడ్డి , నిజాంపేట్ కార్పొరేషన్ నాయకులు సుబ్బారావు మనీశ్వర రావు అరెస్టు చేసి అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## ఈనెల 23, 24 తేదీలలో ఐసీఎన్ అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు

– 'డెక్కన్ అప్‌రైజింగ్ 2025' కు హైదరాబాద్ ఆతిథ్యం




**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** అతిపెద్ద సహజ శరీర దృఢత్వ పోటీలు ఈనెల 23, 24వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు.ఈ వివరాలు తెలిపేందుకు శంషాబాద్‌లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఇదే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు. ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్డ్ ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్‌ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పోటీలు కలవన్నారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు. వీటికి తోడు ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్, ఫిట్‌ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్, గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్, అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు, లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఐసీఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ-డోపింగ్ ప్రోటోకాళ్ళు అమలు చేయనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌ను అత్యాధునిక ఎల్ఈడీ స్టేజ్ ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచరల్ ఫిట్‌నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అథ్లెట్లకు, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందన్నారు. మూడు రోజుల ఈ ఈవెంట్‌లో 22వ తేదీన 400 మందికి పైగా అథ్లెట్ల రిజిస్ట్రేషన్, మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. 23, 24 తేదీల్లో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు.వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని తెలిపారు.

# బురాన్ పల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్







**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 22(ప్రజాజ్యోతి):** బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి లో పల్లెల్లో పనుల జాతర – 2025 లో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన, పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు, బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు, రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్లను కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు. పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసిల్దార్ కు స్పీకర్ సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాలను ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్టిఎ సభ్యులు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో దొంగలు పడ్డారు!



– ఫిక్స్ డిపాజిట్ చేసిన రూ.6 లక్షలు మాయం
– తాండూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఘటన
– నకిలీ బాండ్స్ సృష్టించి ఏటీఎం ద్వారా విత్ డ్రా
– బాధితురాలి ఫిర్యాదుతో వెలుగులోకి
– ఔట్సోర్సింగ్ ఉద్యోగి ప్రేమ్ సింగ్ పై అనుమానం
– అదుపులోకి తీసుకున్న పోలీసులు
– ఖాతాదారుకి న్యాయం చేస్తామన్న బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు
– కేసు నమోదు చేశామన్న తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

**తాండూర్ ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో దొంగలు పడ్డారు! అదే ఇంటి దొంగలు బ్యాంకులో ఔట్సోర్సింగ్ కింద విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ సింగ్ అనే వ్యక్తి బ్యాంకులో డిపాజిట్ చేసిన విశాలాక్షి అనే మహిళ కు చెందిన ఫిక్స్ డిపాజిట్ డబ్బులు కొట్టేసేందుకు మరో నకిలీ బాండ్స్ ను తయారు చేసి ఏటీఎం ద్వారా విత్ డ్రా చేసినట్లు బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు గుర్తించడంతో తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తాండూరు పట్టణానికి చెందిన విశాలాక్షి అనే మహిళ 2008, 2011 సంవత్సరంలో వేరువేరుగా రూ 6 లక్షల రూపాయలను డిపాజిట్ చెంది. అట్టి డబ్బులను అదే బ్యాంకులో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ సింగ్ అనే వ్యక్తి నకిలీ బాండ్స్ సృష్టించి ఆరు లక్షల రూపాయల డిపాజిట్ సొమ్మును ఖాళీ చేశారని బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు చెప్పారు. డిపాజిట్ కాలపరిమితి ముగియడంతో గత నెల 29న విశాలాక్షి అనే మహిళ బ్యాంకుకు వచ్చి రెన్యువల్ చేద్దామనుకున్నా మహిళకు బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రావు మీ ఖాతా ఎప్పుడో క్లోజ్ స్టేటస్ లో ఉంది అంటూ మేనేజర్ చెప్పడంతో ఆందోళనకు గురైన మహిళ విశాలాక్షి తన వద్ద ఉన్న అసలైన డిపాజిట్ బాండ్లను చూపించి తనకు న్యాయం చేయాలంటూ బ్యాంకు మేనేజర్ ను కోరడంతో విచారణ చేపట్టిన బ్యాంకు మేనేజర్ కు అసలు విషయం తెలిసిందన్నారు. దీంతో బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి కి జరిగిన విషయంపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు చెప్పారు. గతంలో 2022 -24 సంవత్సరంలో ప్రేమ్ సింగ్ అనే వ్యక్తి ఔట్సోర్సింగ్ కింద తాండూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహించినట్లు బ్యాంకు మేనేజర్ చెప్పారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా పరిగి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. డిపాజిట్ డబ్బులు నకిలీ బాండ్స్ ద్వారా విత్ డ్రా చేయడంలో ఎవరెవరి హస్తము ఉందనే కోణములో విచారణ చేపడుతున్నట్లు తాండూరు డిఎస్పి బాలకృష్ణ రెడ్డి వివరించారు. ఖాతాదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

– నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా
– పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్ ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. పెద్దేముల్ మండలంలోని పలు గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర – 2025 లో భాగంగా పెద్దేముల్ మండలం బండపల్లి, ఇందూరు గ్రామాలలో రూ.16 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. అలాగే సిద్ధన్న మడుగు తండాలో రూ.20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అట్టి భవనాలను త్వరలోనే నిర్మించి అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పలువురు రైతులకు ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, కంపోస్ట్ షెడ్లు, కోళ్ళ ఫామ్, మేకల షెడ్లు మంజూరు కావడంతో మంజూరు పత్రాలను అందించడం జరిగిందన్నారు. గ్రామీణ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, ఉపాధి హామీ కూలీలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ధారాసింగ్, పెద్దేముల్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి




– ఎర్ర జెండా వద్దకు వెళితే నీడ దొరుకుతుందనే పేదల నమ్మకాన్ని కాపాడుకునే ఉద్యమ కార్యాచరణ ఉండాలి
– సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి) :** కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్ (గాజుల రామారం) ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ శ్రేణులు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో పార్టీ ప్రాతినిధ్యం పెంచుకోవడం ద్వారా పార్టీని మరింతగా బలోపేతం చేయాలన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా 'కామ్రేడ్ పొట్లూరి నాగేశ్వర రావు నగర్'(గాజుల రామారం)లోని 'కామ్రేడ్ ఎన్.బాలమల్లేశ్' హాల్‌లో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో మూడవ రోజు శుక్రవారం చాడ వెంకట రెడ్డి సందేశమిచ్చారు. సభలో చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాలేదని, తగిన గుర్తింపు రాలేదని విమర్శలు ఉన్నాయని, అయితే భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చరిత్ర కలిగిన ఎర్ర జెండా వద్దకు, సిపిఐ వద్దకు వెళితేనే తమకు నీడ (నివాస స్థలం) దొరుకుతుందనే నమ్మకం నేటికీ పేదల ప్రజలలో ఉండడం సిపిఐ గర్వకారణమన్నారు. ఆ నమ్మకాన్ని కాపాడుకునే విధంగా భూపోరాటాల ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. రాష్ట్రంలో ధరణి పోయి భూభారతి వచ్చినప్పటికీ క్షేత్ర స్థాయిలో పూర్తి స్థాయిలో అమలు కావడంలేదు. ఇప్పటికీ గ్రామ స్థాయిలో భూ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా ఉద్యమాలు చేపట్టాలన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఉద్యమాలే ఊపిరి అని, తెలంగాణ రాష్ట్రంలో పార్టీని విస్తరించడానికి, బలోపేతం చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేసే దిశగా పార్టీ నాయకులు, శ్రేణులు కంకణబద్దులు కావాలన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యం పేరుతో నియతృంత్వ, ఫాసిస్టు పాలనను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదవాది, ఆర్ఎస్ఎస్ వ్యక్తి గత 11 ఏళ్లుగా ఢిల్లీలో ఎర్ర కోటపై జాతీయ జెండాను ఎగురవేయడం దురదృష్టకరమన్నారు. ఈ నేపథ్యంలో బిజెపిని ఎదుర్కొనేందుకు వామపక్ష పార్టీలు ఆచీతూచీ అడుగులు వేయాలన్నారు. బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా 'బిజెపికి ఆటావో దేశ్‌కో బచావో' నినాదంతో దేశ వ్యాప్తంగా ప్రచారాన్ని సిపిఐ నిర్వహించిందని గుర్తు చేశారు.

## బిజెపి నాయకులని అరెస్టు చేసిన పోలీసులు




**కొడంగల్ ఆగస్టు 22 ప్రజాజ్యోతి :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముట్టడి బయలుదేరిన కొడంగల్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీ కోడంగల్ టౌన్ మాజీ అధ్యక్షుడు గంటి సర్వేశ్, మండల మాజీ జనరల్ సెక్రెటరీ కరాటే శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షులు ప్రవీణ్, బీజేవైఎం జిల్లా నాయకుడు బి సాయికుమార్, మరియు అనిల్ కుమార్, అరున్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరైన చర్య కాదని తెలిపారు.

## మోత్కూర్ హైస్కూల్ విధ్యార్ధులకు క్రీడా దుస్తులు అందజేత




**దోమ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ జెడ్పిహెచ్ యస్ పాఠశాలలో గ్రామ యువకులైనటువంటి కె.రాఘవేందర్, చాకలి శ్రీనివాస్‌లు మరియు పాఠశాల సైన్స్ టీచర్ అనంతయ్య తన మేనల్లుడు స్వర్గీయ (బోయిని శ్రీకాంత్) జ్ఞాపకార్ధంగా విధ్యార్ధులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ ను అందజేయడం జరిగింది.ఈ సంధర్భంగా గ్రామ యువకులు మాట్లాడుతూ..మన గ్రామ పాఠశాలకు,విధ్యార్ధుల కు మావంతు సహాయం ఎప్పుడూ చేస్తూనే ఉంటామని కావున విద్యార్థులందరూ చదువులో, ఆటల్లో మంచి నైపుణ్యం కనబర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు మోత్కూర్ అరుణోదయ యూత్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాఘవేందర్ రెడ్డి, నరేష్ మరియు సైదుగారి శివ,సండి వెంకటయ్య, ఉప్పరి వెంకటేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడిల దొంగ వ్యాపారం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడాన్ని దళిత సంఘాలు తీవ్రంగా ఖండన - చివరికి విడుదల



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి) :** మార్వాడిలా దోపిడి వ్యాపారం పై జరుగుతున్న ఉద్యమంలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడం దళిత సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి మార్వాడీలు అంటే మాకు వ్యతిరేకం కాదు మార్వాడిచేస్తున్న దొంగ వ్యాపారం పై మా పోరాటం దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే తెలంగాణ శ్యామ్ ఓయూ ప్రజా కళాకారుడు శంకర్‌ను సూరారం పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టారుదళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్ర దళిత సేన జాతీయ అధ్యక్షుడు జేమ్స్ ప్రజాకవి జయరాం దళి దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి హనుమకొండ ప్రేమ్ కుమార్ దేవయ్య అరెస్టు అయిన వారిని పరామర్శించారు సందర్భంగా దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భూదల అమర్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ ప్రకారం ఎక్కడనైనా నివసించే హక్కు భారత పౌరులకు ఉందని శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే అరెస్టు చేయడం సరికాదని ఖండించారు కానీ తెలంగాణలో మార్వాడి వ్యాపారులు నాసిరకం సరుకులు తెచ్చి వ్యాపారాలు చేయడం ఎదుటి వ్యాపారులను అంటే తెలంగాణ వ్యాపారులను కించ పరిచేవిధంగా ప్రవర్తించడం చట్ట విరుద్ధమని అని అన్నారు మార్వాడీలు అంటే మాకు వ్యతిరేకం కాదు కానీ వారు చేసే నకిలీ వ్యాపారానికి వ్యతిరేకందళితులపై దాడి చేసే మార్వాడీలను వదిలిపెట్టమని తెలంగాణలో వ్యాపారం చేసుకుంటుతెలంగాణ వాళ్లపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు మార్వాడి వ్యాపారులపై ప్రభుత్వం నిఘా పెంచి నకిలీ వస్తువుల పై చర్య తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అరెస్టు తీవ్రంగా ఖండించారు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ శంకర్ రెడ్డి సీఐ కృష్ణ స్పందించి అరెస్టు చేసిన వారిని విడుదల చేశారు.

## శ్రావణమాసం చివరి శుక్రవారం వైభవంగా శ్రీ అష్టలక్ష్మి పూజ





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి) :** శ్రావణ మాసము చివరి శుక్రవారం సందర్భంగా అన్నపూర్ణ వారి సహృహం నందు వైభోగంగా శ్రీ అష్టలక్ష్మి పూజ ఆచరించి పలువురు ముత్తైదులకు తాంబూలాలు ఇచ్చి వారినీ సాక్షాత్తు ఆ లక్ష్మి సరూపముగా భావించి వారి నుండి ఆశీర్వాదం తీసుకున్న అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉన్నారు.



## లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్,ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయ 63వ వార్షికోత్సవం సందర్భంగా పోచమ్మ తల్లిని శుక్రవారం రోజున దర్శించుకుని ప్రత్యేక పూజలు





నిర్వహించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయం లోకమాత పోచమ్మ దేవాలయం అని జగిత్యాల జిల్లా ప్రజలందరు సుఖ శాంతులతో ఆయూర్ ఆరోగ్యలతో పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గాజుల లలిత,గాజుల రాజేందర్ బిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ చింతల గంగాధర్ నీలి ప్రతాప్ గాజులు శ్రీనివాస్ అజయ్ విజయ్ ఉత్సవ కమిటీ సభ్యుల రాజా గోపాల్ చారి మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

## పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 22(ప్రజాజ్యోతి):
జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 10 లక్షల తో





నిర్మించనున్న వంటగది నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మోడల్ స్కూల్లో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం మోడల్ స్కూల్లో వసతులు,విద్య బోధన,బోజన వసతి గురించి తెలుసుకొని, విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,ఎంఈఓ గాయత్రి,ఎంపీఓ రవి బాబు డిఈ మిలింద్,ఏఈ రాజ మల్లయ్య ,మాజీ సర్పంచ్ లు రజిత శేఖర్,బొడ్డు దామోదర్,ప్రిన్సిపాల్ సరిత దేవి,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,రెవెన్యూ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ ప్రారంభించిన జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామ శివారులో నిర్మించిన చెక్ డ్యామ్‌ను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 5 లక్షల రూపాయల




వ్యయంతో నిర్మించిన ఈ చెక్ డ్యామ్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. చిన్న చిన్న చెక్ డ్యామ్‌ల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతుల బోర్లలో నీటి స్థాయి పెరుగుతుందని తెలిపారు. భూమి కోతకు గురికాకుండా నిలువరించడంలో కూడా ఇవి తోడ్పడతాయని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు ఉపాధి కల్పించడం ద్వారా ఎంతోమంది జీవితాలకు జీవనోపాధిగా మారిందని అఫ్జల్ బేగం గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా రైతుల పొలాలలో భూమిని చదును చేయడం, గుట్టలపై కాంటూరు కందకాలను తవ్వడం, చెరువులలో మట్టిని తొలగించడం వంటి పనులు ఎంతో ప్రయోజనకరమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎస్‌కే సాబేరా బేగం, వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి, ఎంపీడీవో సత్తయ్య, ఏపీఓ కొమురయ్య, ఈసీ రాజు, టి.ఏలు నవత, నాగరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి జాఫర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, గంట బుచ్చగౌడ్, మెండ శ్రీనివాస్, బండారు బాల్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం, నిమ్మ సుధాకర్ రెడ్డి, సిరిపురం మహేందర్, నిమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జటిలమైన బ్రతుకులు..

## జీవి"(జీ)తం" లేని జర్నలిజం..?

- దిశ మారుతున్న.... దశ మారని బతుకులు
- సోషల్ మీడియాతో చిత్తవుతున్న జర్నలిజం
- పుట్టగొడుగుల్లా పెరుగుతున్న యూట్యూబ్ ఛానెల్లు, వెబ్ న్యూస్‌లు
- టార్గెట్ల పేరిట వేధిస్తున్న యాజమాన్యాలు

టేకుల సాగర్ – హుజురాబాద్, ప్రజాజ్యోతి:
వార్తల సేకరణలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అవినీతి, అక్రమాలను బయటపెడుతున్న జర్నలిస్టులకు బ్రతుకుల్లో మాత్రం ఆకలి కేకలే మిగులుతున్నాయి. అట్టడుగున ఉన్న రాజకీయ నాయకులను అందలమెక్కించిన జర్నలిస్టుల బ్రతుకులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న



చందంగా ఉన్నాయి. సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్న ప్రజల సమస్యలను వెలికి తీసి తన కలంతో కదం విలేకరుల జీవితాలు అంధకారంలోనే మిగిలిపోతున్నాయి. రాజ్యాంగానికి నాలుగవ స్తంభంగా ఉన్న జర్నలిజం నేడు అన్నమో రామచంద్ర అనే పరిస్థితికి దిగజారిపోతుంది. ప్రజా సమస్యలు పరిష్కారం చూపే జర్నలిస్టు నిత్యం సమస్యలు వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెచ్చిన ఎంతో మంది జర్నలిస్టులు హత్యలకు గురైన సంఘటనలు ఉన్నాయి. వృత్తి కోసం ప్రాణాలు అర్పించే ఉద్యోగాలు ఉండొచ్చు కానీ, ఎలాంటి జీతభత్యాలు లేని, ఉద్యోగ భద్రతలేని, సమాజ శ్రేయస్సు కోరే ఏకైక వృత్తి జర్నలిజమే. అటు యాజమాన్యాల ఒత్తిడి, ఇటు కుటుంబ పోషణ కోసం తిప్పలు పడుతూ, చేసే వైట్ కలర్ వృత్తి కోసం అప్పుల పాలవుతూ ఆరి గోసాలు పడుతున్న జర్నలిస్టుల బాధలు వినేది ఎవరు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు వీరికి సన్నిహితులుగా ఉంటారు వీరి పనులు తేలికగా జరిగిపోతాయి అని సామాన్యులు అనుకుంటారు కానీ ఇందుకు విరుద్ధంగా యదార్ధ ఘటనలు ఉంటాయి. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా వీరి సొంత అవసరాలు తీర్చుకోలేని అభాగ్యులుగా మిగిలిపోతున్నారు. నాలుగు నమస్తేలు, రెండు కరచాలలతో వీరి రోజు ముగుస్తుంది.


### – ప్రజల సమస్యలు... జర్నలిస్టుల కష్టాలు:

ప్రజల సమస్యలను వెలికితీసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విలేకరులు, తమ సమస్యలతోనే నలుగుతున్నారు. వృత్తిలో ప్రమాదాలు సహజం. కానీ, ప్రాణాలు పణంగా పెట్టి పని చేసిన జర్నలిస్టులు హత్యలకు గురైన సంఘటనలు దేశంలో తరచుగా జరుగుతుంటాయి. జీతం లేకుండా, భద్రత లేకుండా, ఎటువంటి మద్దతు లేకుండా పనిచేసే ఏకైక వృత్తి జర్నలిజమే అనడంలో అతిశయోక్తి లేదు.

### – యాజమాన్యాల ఒత్తిడి, అప్పుల బారిన జర్నలిస్టులు:

ఒక వైపు యాజమాన్యాలు లక్ష్యాలు విధిస్తాయి, మరో వైపు కుటుంబ పోషణ కోసం అప్పులు. వేతనం తక్కువగా, ఒత్తిడి ఎక్కువగా, పని గంటలు లెక్కలేనివి. ఎన్నో సందర్భాల్లో విలేకరులు తమ కుటుంబ అవసరాలు తీర్చుకోలేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. “రాజకీయనాయకులకు, అధికారులకు సన్నిహితులుగా ఉంటారని, వీరి పనులు సులభంగా జరుగుతాయని సామాన్యుల అభిప్రాయం. కానీ నిజానికి వీరి అవసరాల కోసం తలుపులు తట్టి తిరగాల్సిందే.

### – సోషల్ మీడియా దెబ్బ:



టెక్నాలజీ అభివృద్ధితో పాటు జర్నలిజం రూపం మారింది. ఫేస్‌బుక్, యూట్యూబ్, వెబ్ న్యూస్‌లు పుట్టగొడుగుల్లా విస్తరించాయి. ఒక్కో వ్యక్తి యూట్యూబ్ ఛానల్ తెరిచి వార్తా ప్రసారం చేస్తూ “జర్నలిస్టు” పేరును వాడుతున్న పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల నిజమైన జర్నలిజం విలువ తగ్గిపోతోందని సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “సమాచారాన్ని సమీకరించడానికి శ్రమ, సమయం, బాధ్యత అవసరం. కానీ ఇప్పుడు ఎవరికైనా ఫోన్, కెమెరా ఉంటే ‘జర్నలిస్ట్’ అనే పేరు వాడుతున్నారు.

### – దిశ మారుతున్నా, దశ మారని బతుకులు:

క్రమేపీ జర్నలిజం డిజిటల్ వైపు మలుపు తిరిగినా, విలేకరుల పరిస్థితుల్లో పెద్దగా మార్పు లేదు. కొత్త వేదికలు వచ్చినా, పాత సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ వేతనాలు, ఒత్తిడి, ప్రమాదాలు... ఇవన్నీ నిత్యసంగతుల్లా మారాయి.

**సమాజం కోసం శ్రమిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టుల జీవితం విరుద్ధాల సమాహారం. వారు ప్రాణాలను సైతం పణంగా పెట్టి అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నారు. కానీ ఆ సాహసాలకు ప్రతిఫలంగా లభించేది ఆకలి, అప్పులు, అస్థిరత మాత్రమే. సమాజాన్ని మార్చే కలం, మనుగడ కోసం కష్టపడుతోంది. “కోటి విద్యలు కూటికోసం” అనే సామెతను తలదన్నేలా, చదువుకున్నా, శ్రమించినా జర్నలిస్టుల వద్ద తగిన గుర్తింపు లేదు. రాజకీయ నాయకులను అందలమెక్కించే కలం, తన స్వంత గూటి కోసం మాత్రం పోరాడుతుంది. సమాజానికి మంచి చేయాలని, ప్రజా సమస్యలను తమ భుజాలపై ఎత్తుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పరితపించే జర్నలిస్టులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు.**

### – జర్నలిస్టుల భవిష్యత్తు?:

“జర్నలిజం పునర్నిర్మాణం అవసరం. ప్రొఫెషనల్ శిక్షణ, సరైన వేతనాలు, భద్రత, చట్టపరమైన రక్షణ లేకుండా జర్నలిజం నిలబడదు. ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగవ స్తంభం అని అందరూ చెబుతారు. కానీ ఆ స్తంభం పగుళ్లతో నిండిపోతే సమాజం కూడా కదిలిపోతుంది.”

### – కలానికి గౌరవం.. కలంకి భద్రత అవసరం:

ప్రజల సమస్యలను స్వంత సమస్యలుగా తీసుకొని రాస్తున్న విలేకరులకు ఇప్పుడు గౌరవం మాత్రమే కాక, భద్రత కూడా అవసరం. వారి కలానికి సముచితమైన విలువ, వారికి కనీస వేతనాలు, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఎందుకంటే, వారు కేవలం వార్తలు రాయడం కాదు... ఒక సమాజాన్ని నిర్మిస్తున్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్, ఆగస్ట్ 22, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ





సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో 2025 ఆగస్ట్22 శ్రావణ మాసం చివరి శుక్రవారం , శుక్ల పక్షం, చతుర్థశి పర్వదినం ను పురస్కరించుకొని 60 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారుపారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయపూజారిఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు శ్రావణ మాసం సందర్భంగా గెలుపొందిన వారికి చీరలువడ్లగట్ట గోపి – స్వాతి దంపతులు బహుకరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాలశ్రీనివాస్,అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, లత, ప్రసన్న, లత, లక్ష్మి, జయ శ్రీ, అన్నపుర్ణ, పద్మావతి, తార, రమ్య, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పూరనిపేట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఘనంగా మాతలచే కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్,ఆగస్ట్ 22, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణ న్యూ బస్టాండ్ సమీపంలో పూరనిపేట లో కొలువై ఉన్న శ్రీ శివపంచాయత్ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం లో ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉ



పసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వారి అధ్వర్యంలో 2025 ఆగస్ట్22 శ్రావణ మాసం చివరి శుక్రవారం , శుక్ల పక్షం,చతుర్థశి పర్వదినం ను పురస్కరించుకొని మాతలచే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేశారు పారాయణం అనంతరం శ్రావణ మాసం సందర్భంగా మాతలు ఒకరికొకరు పసుపు కుంకుమ వాయినాలు ఇచ్చుకున్నారు తదుపరి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో బోరు మోటర్ ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కొత్త అంగన్వాడి సెంటర్లో



ఈరోజు బోరు మోటర్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బురక కృష్ణవేణి, పందిళ్ల శ్రీనివాస్ గౌడ్, బుర్కా శ్రీనివాస్, మేఘ నరసయ్య, బుర్కా ధర్మేందర్, మంగుళపు రాజ్యం, గ్రామపంచాయతీ ఆపరేటర్ రామచంద్రం, గ్రామపంచాయతీ సిబ్బంది రామదాసు, రాజు, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22, (ప్రజాజ్యోతి)
కరీంనగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. నిధులు



సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శుక్రవారం రోజున సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కొత్తపెల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత– మహేష్ లతో కలిసి.. గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు.. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, మరియు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల తో పాటు అధికారులు ఘన స్వాగతం పలికారు.వారికి పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పంచాయతీ కార్యాలయం భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు.వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం. పంచాయతీ కార్మికులను సన్మానించారు. వంద రోజుల పనిలో పూర్తి దినాలు పనిచేసిన కార్మికులను ఈ సందర్భంగా గుర్తించి సన్మానించారు. అనంతరం ఈజీఎస్ నిధులతో పశువుల పాకలు నిర్మించుకున్న రైతులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత– మహేష్, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, ఖాజపూర్ మాజీ సర్పంచ్ ఇల్లందుల రాజమ్మ, కొత్తపెల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ కమల మనోహర్,సింగిల్ విండో డైరెక్టర్ లింగయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు తిరుపతి ,శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, మండల్ స్పెషల్ ఆఫీసర్ పవన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో లక్ష్మి, ఎంపీఓ నరసింహారెడ్డి, స్పందన భువనచంద్ర.. పలువురు అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణాన్ని సమతుల్యం చేసేది పచ్చదనమే ఎమ్మెల్యే రాగమయి.

**పచ్చదనం, పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే.**

సత్తుపల్లి ఆగస్టు22(ప్రజా జ్యోతి).

పచ్చదనంతోనే వాతావరణం సమతుల్యం అవుతుందని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా కాకర్లపల్లి రోడ్డు కు ఇరువైపులా మొక్కల నాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటినారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వల్ల కాలాలు టైం కి



రావడం లేదని, పచ్చదనాన్ని అంతరింప చేస్తున్నారని, దీనివలన విపరీతమైన కాలుష్యం,ఎండ వేడిమి అధికమవుతున్నాయని అన్నారు. పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి,పెద్ద చేస్తే భావితరాలకు పచ్చదనాన్ని బహుమానంగా అందించిన వారము అవుతామని, భవిష్యత్తులో ఆక్సిజన్ కొరత ఉ ండదని, కాలాలు సమయానుకూలంగా వచ్చి, వర్షాలు,ఎండలు మంచిగా ఉంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను పెంచితే భావితరాలకు ఎంత ఉ పయోగపడుతుందని తెలియజేశారు. పచ్చదనం లేకపోవడంతో సత్తుపల్లిలో విపరీతమైన ఎండ ఉన్నదని, దీనిని గమనించి పచ్చదనాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్ల గుండ్ల నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, మొరిశెట్టి సాంబశివరావు, తోట సుజలా రాణి, కుమారి, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,గొల్లమూడి మధు, తమ్మిశెట్టి గణేష్, గఫర్ ఆంగోతు రామారావు, యూత్ నాయకులు, కాకర్లపల్లి కాలనీ ప్రజలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# అందరివాడు మన చిరంజీవి ఎమ్మెల్యే రాగమయి.

**చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా యాచకులకు బోజన ప్లేట్లు పంపిణీ.**

సత్తుపల్లి ఆగస్టు22(ప్రజా జ్యోతి).

సినీ నటుడు,పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను సత్తుపల్లి నియోజకవర్గం లోని చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను స్థానిక రింగ్ సెంటర్లో శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విశిష్ట అతిథిగా



హాజరై,భారీ కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా యాచకులకు భోజనం ప్లేట్లు,ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరంజీవి అంటే ఆయనకు మన నియోజకవర్గంలో ఎందరో అభిమానులు ఉన్నారని, వారు బ్లడ్ బ్యాంక్, నేత్రదాన సెంటర్లను ఏర్పాటుచేసి ఎందరికో రక్త దానం చేసి ప్రాణాలు కాపాడారని ఆయన సేవలు కొనియాడారు. సంపాదనకే విలువ ఇవ్వకుండా,సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరికీ సేవల అందించిన మహనీయుడు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, పట్టణ మాజీ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి గణేష్, మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, ,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాపు సంఘం నాయకులు రామిశెట్టి సుబ్బారావు, సీనియర్ పాత్రికేయులు చిరంజీవి అభిమానులు,బాలకృష్ణ, బత్తుల భరత్ కుమార్, కాలం రామకృష్ణ,స్టూడియో రాము, యాసిర్,రామిశెట్టి లక్ష్మణ్ రావు,కల్నేని రాజేష్, తోట రాజేష్,ఐ శ్రీను, రామిశెట్టి శ్రీను,చంటి, నాగు, తమ్మిశెట్టి గణేష్, వంశీ,మెగాస్టార్ చిరంజీవి అభిమానులు,మెగా కుటుంబ అభిమానులు, కాపు సంఘం కుటుంబ సభ్యులు, చిరు యూత్, సేవా సమితి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా,యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**పీఎం శ్రీ పాఠశాలలపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధులు సమర్థవంతంగా వినియోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పీఎం శ్రీ పాఠశాలలపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోనీ పీఎం శ్రీ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, పాఠశాల నిర్వహణ గ్రాంట్ క్రింద మంజూరు చేసిన నిధులను వినియోగించిన తీరు వివరాలను అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దేశంలో ఇతర ప్రాంతాల కళలు,సంస్కృతి పట్ల అవగాహన ఉండేలా కార్యక్రమాల అమలుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన నిధుల వినియోగానికి సంబంధించి పిపిఏ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.యూత్, ఎకో క్లబ్ నిధుల వినియోగం జాగ్రత్తగా వాడాలని అన్నారు. న్యూస్ పేపర్, మ్యాగజైన్ పిల్లలకు అవసరమైనవి పాఠశాలలకు వేయించాలని అన్నారు. పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి చిన్న, చిన్న మరమ్మత్తు పనులు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగ పద్మజ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ,ఎల్.డి.ఎం.,పీఎం శ్రీ పాఠశాల హెడ్ మాస్టర్ లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ క్రింద సామాజిక, వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఉపాధిహామీ పని చట్టరీత్యా కల్పించిన హక్కు**

**పనుల జాతర-2025 కార్యక్రమంలో పూర్తయిన పనులు ప్రారంభించి, గ్రామసభ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర-2025 కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు.అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు.గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు.ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉ పాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉ పాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు,పౌల్ట్రీ,గేదెలు,మేకలు,గొర్రెల షెడ్లు,సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు.ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు.గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని,చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సమస్యలు,పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు,కలెక్టర్ ఆదేశాలిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో ఎన్.సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ



కలెక్టర్ అన్నారు.వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు.గ్రామంలో అధికారి రాంబాబు,రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్,తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
- **పాడి పశువుల కొనుగోలులో నిబంధనలు పాటించాలి**
- **ప్రతి పాడి పశువుకు బీమా సౌకర్యం కల్పించాలి**
- **పాడి పశువుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులను కొనుగోలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శుక్రవారం పాడి పశు వుల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ప్రస్తుతం మొదటి విడతలో 125 సభ్యులకు 2 పశువులు చొప్పున పాడి పశువులు కొనుగోలు చేస్తున్నామని అన్నారు.పాడి పశు వుల కొనుగోలు కోసం కొనుగోలు కమిటి లబ్దిదారులతో



కలిసి వెళ్ళాలని, అక్కడ 2 నుంచి 3 రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నందున వసతి కోసం ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పాడి పశువులు ఎక్కడి నుండి కొనుగోలు చేస్తాం, ఎంతకు కొనుగోలు చేస్తాం,రవాణా కు అయ్యే ఖర్చు,భీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ గ్రౌండింగ్ లో భాగంగా ఒక్కో లబ్ధిదారులకు 2 పాడి పశువుల చొప్పున పంపిణీ చేయాలని, దీనికి అనుగుణంగా పాడి పశువుల కొనుగోలు ప్రాంతాలను గుర్తించాలని అన్నారు.జిల్లాలో ఉన్న వాతావరణం కు అలవాటు పడే పశువులను కొనుగోలు చేయాలని, పాడి పశువులు కొనుగోలులో నిర్దేశిత నిబంధనలను అధికారులు తూ.చ. తప్పకుండా పాటించాలని, రవాణా కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ డాక్టర్ పరిశీలించాలని,కొనుగోలు చేసిన ప్రతి పాడి పశువుకు భీమా సౌకర్యం కల్పించాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య,ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు,ఎంపిడిఓలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా మిషన్ భగీరథ త్రాగునీరు

చర్ల , ఆగష్టు 22:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలోని లింగాపురం గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ త్రాగునీరు పంచాయతీ సిబ్బంది కళ్ల ముందే వృధా చేస్తున్నా కనీసం దానిని ఆపే ప్రయత్నం కూడా చేయడం లేదు అని రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో నాటి తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది అని దీనికోసం వేల కోట్లు రూపాయలను వెచ్చించింది అని ప్రజల కోసం ఇంత ఖర్చు చేసినా కొందరి నిర్లక్ష్యం కారణంగా త్రాగు నీరు వృధా అవుతున్నాయి గ్రామస్తులు అంటున్నారు. పేద ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చే విధంగా ఈ మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రజలు ఆర్వో నీరు త్రాగటంవలన మోకాళ్ల నొప్పులు, చిన్న పిల్లలలో ఎదుగుదల లోపం, ఎముకలు మెత్తబడే అవకాశాలు ఉంటాయి అని వైద్యులు సుచిస్తున్నారు . కానీ కొంతమంది మిషన్ భగీరథ త్రాగు నీటిని నారు పంటలకు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావటం లేదని గ్రామస్తులు అంటున్నారు. పంచాయతీ



, వాహనాలు కడుక్కోటానికి, మొక్కలకు నీళ్లు పెట్టుకోవడానికి వృధాగా వినియోగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ సిబ్బంది కళ్ళముందే ఇదంతా జరుగుతున్న కార్యదర్శి, సిబ్బంది స్పందించి త్రాగునీటి వృధా చేయకుండా గ్రామస్తులు వినియోగించే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మండల, జోనల్ స్థాయి క్రీడల నిర్వహణ

ఇల్లందు, ఆగస్ట్ 22, ప్రజాజ్యోతి:

సెప్టెంబర్ 2, 3 తేదీలలో మండల స్థాయి, సెప్టెంబర్ 9, 10 తేదీలలో జోనల్ స్థాయి క్రీడలను నిర్వహించనున్నట్లు ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి యంఈఓ లు ఉమాశంకర్, కె కాంతారావులు తెలిపారు. శుక్రవారం జరిగిన పీడీ డైరెక్టర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జోనల్ స్థాయి క్రీడలను జెకె కాలనీ బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పిహెచ్ఎస్ (గర్ల్స్) హెచ్ యం ఎల్. రాంబాబు, పిడి లు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల అరెస్టు సరికాదు

ఇల్లందు, ఆగస్ట్ 22, ప్రజాజ్యోతి:

తెలంగాణ ఉద్యమకారుల అరెస్టు సరికాదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ ఉ ద్యమ నాయకుడు, మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి మాదిగ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి ఎంతోమంది ప్రాణాలర్పించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ అస్తిత్వ ఆత్మగౌరవం కాపాడడం గురించి మాట్లాడితే అరెస్టు చేయడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. గుజరాతి, మార్వాడి, రాజస్థాన్, నార్త్ ఇండియన్ పెట్టుబడి దారి వ్యాపార వర్గాలు తెలంగాణలో పట్టణం నుండి పల్లె వరకు విస్తరించి తెలంగాణ ప్రజలకు ఉపాధి లేకుండా చేస్తున్న ఈ మార్వాడి వ్యాపార పెట్టుబడిదారుల కల్తీ వ్యాపారాలు, మోసపూరితమైన వ్యాపారాలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని ధ్వంసం చేస్తున్న ఈ మార్వాడి పెట్టుబడిదారుల నుండి తెలంగాణ అస్తిత్వలు ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారులు నాయకులు డాక్టర్ పిడమర్తి రవి, డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులను అరెస్టు చేయడాన్ని యావత్ తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.
మార్వాడీలకు కొమ్ము కాస్తూ పెత్తందారులు ఉ ద్యమకారులు, మార్వాడి గో బ్యాక్ నార్త్ ఇండియన్స్ గో బ్యాక్ ఉద్యమాన్ని ఆపాలని చూస్తే తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ అయినా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ నుండి మార్వాడి గో బ్యాక్ ఉద్యమం చేయాల్సి వస్తుందని తెలిపారు. అరెస్టు చేసిన తెలంగాణ



ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# భద్రాచలం తహసీల్దారుగా దానియాల వెంకటేశ్వర్లు పూర్తి బాధ్యతలు స్వీకరణ

భద్రాచలం, ఆగస్టు 22, ప్రజాజ్యోతి:

భద్రాచలం తహసీల్దారుగా ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న దానియాల వెంకటేశ్వర్లు శుక్రవారం పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించారు. గత ఆరు నెలలుగా భద్రాచలం తహసీల్దారు దీర్ఘకాలిక సెలవులో ఉండటంతో డిప్యూటీ తహసీల్దారుగా పనిచేస్తున్న దానియాల వెంకటేశ్వర్లుకు జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తానని తెలిపారు. భద్రాచలం ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో ఘనంగా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

భద్రాచలం టౌన్, ఆగష్టు 22 (ప్రజాజ్యోతి)

భద్రాచలం.పట్టణం లో మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదినం సందర్భంగా భద్రాచలం మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్,చిరంజీవి సేవా సమితి ఆధ్వర్యంలో




చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి సరోజిని అనాధాశ్రమం లోని 150 మంది అనాథలు,వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలన చిత్ర రంగంలో ఒంటరిగా వచ్చి అందరిలో నిలబడి తన కుటుంబానికే ఆసరాగా కాకుండా యావత్ భారత దేశంలో ఉన్న చిరంజీవి అభిమానులకు అండగా నిలిచిన,నిలుస్తున్న చిరంజీవి అందరికీ ఆదర్శమని చిరంజీవి అభిమాన సంఘాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రజనీ టాప్ తాళ్లపూడి రాము,ఆయుర్వేదిక్ శ్రీనివాస్,ఆదిబాబు,పోకల శ్రీనివాస్ ,సురేష్ ,నాగు,అశోక్,గోపి,మంగరాజు, చినబాబు,ఇ అభిమానులు పాల్గొన్నారు..

## అమ్మవారి ఆలయంలో ఘనంగా సామూహికంగా కుంకుమ పూజలు

భద్రాచలం టౌన్, ఆగష్టు 22(ప్రజాజ్యోతి)

భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ లో వేంచేసిన శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో చివరి శుక్రవారం సందర్భంగా సామూహికంగా



కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళల తరలివచ్చి అమ్మవారిని కోరికలు నెరవేర్చమని వారు కుంకుమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు ఆలయ కమిటీ తరపున వారికి కుంకుమని మరియు పూజా సామాగ్రిని అందించారు.

## యు టి యఫ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు అభినందనలు

భద్రాచలం టౌన్, ఆగష్టు 22(ప్రజాజ్యోతి)

భద్రాచలం పట్టణం లోని కోర్రాజులు గుట్ట జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో నూతనంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన కొనకంచి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లవేళలా సంఘం చేదోడు వాదోడుగా ఉ



ంటుందని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు కొమరం శ్రీనివాస్ సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు లు ఎం రమేష్ మండల కార్యదర్శి పి భారతి, కే శ్రీనివాస్, ఎస్ రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్

**వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు**

**దుకాణాలు మూసి వెళ్లిపోయిన డాక్యుమెంట్ రైటర్స్**

**వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ రిజిస్ట్రేషన్లు అవినీతిపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు**

అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)
వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయం పై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి సోదాలు చేశారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సోదాల్లో భాగంగా డాక్యుమెంట్ రైటర్స్ తమ దుకాణాలను మూసివేసుకొని వెళ్లి పోయారు. రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తమకు వనస్థలిపురం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో లంచం అడుగుతున్నారంటూ ఫిర్యాదు అందిందన్నారు.



రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో గల రెండువందల చదరపు గజాల ప్లాటు గల యజమాని తన ప్లాటు రిజిస్ట్రేషన్ కోసం వనస్థలిపురంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి తన ప్లాటు రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా సబ్ రిజిస్టర్ రాజేష్ కుమార్ ను కోరడం జరిగిందని. అందుకు సబ్ రిజిస్టర్ తాను రిజిస్ట్రేషన్ చేస్తానని అందుకు లక్ష రూపాయలు తనకు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్నారు. అందుకు అతను తాను లక్ష రూపాయలు ఇవ్వలేనని 70 వేల రూపాయలు ఇవ్వగలనని అనడంతో సబ్ రిజిస్టర్ సరేనన్నాడు. శుక్రవారం రోజు సదరు వ్యక్తి 70 వేల రూపాయలు తీసుకొని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రాగా ఆ డబ్బును డాక్యుమెంట్ రైటర్స్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న రమేష్ కు ఇవ్వమని చెప్పాడు. ఆ డబ్బులు తీసుకున్న రమేష్ వాటిని సబ్ రిజిస్టర్ కు అందిస్తుండగా ఇద్దరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా లంచం అడిగితే 1064 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలపై కుపి లాగుతామన్నారు.

# లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

మొదటిపేజీ తరువాయి..



ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ



మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.
కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా

**సింగూరును టూరిస్ట్ హబ్ గా మారుస్తా :మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**నియోజకవర్గంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల మెరుగుకు ప్రత్యేక శ్రద్ధ**

**మునిపల్లి మండలంలో రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన**

**కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

సంగారెడ్డి , ఆగస్టు 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-
ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో ని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు





తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు. వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు. త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుండి సీరూరు వరకు సింగూరు బ్యాక్ వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునుగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హోటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్టో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు



ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్ట్లలో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగితం నుండి కోదూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

**రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి:**

మునిపల్లి పర్యటన సందర్భంగా మంత్రి మండలంలో ని వివిధ గ్రామాలలో రూ. 70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం శంకుస్థాపన చేశారు. మంత్రి శుక్రవారం శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇలా ఉన్నాయి. 2.20 కోట్లతో సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, బుదేర లో ఆదనపు తరగతి గదులు మరియు ప్రహరీ గోడ నిర్మాణం. 43 లక్షలతో కళాశాలలో మౌలిక సదుపాయాలు 98 లక్షలతో మునిపల్లి-ఖమ్మంపల్లి బి.టి. రోడ్డు నిర్మాణం 1.24 కోట్లతో మోడల్ స్కూల్, మునిపల్లిలో చేసిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం. 34.50 లక్షలతో యస్.సి. బాయ్స్ హాస్టల్, మునిపల్లిలో పలు అభివృద్ధి పనులు 1.96 కోట్లతో మునిపల్లి చందాపూర్ బి.టి.రోడ్డు నిర్మాణం 1.26 కోట్లతో పి.డబ్ల్యుడి రోడ్డు - తక్కెడల్లి బి.టి. రోడ్డు నిర్మాణం. 57.50 లక్షలతో కె.జి.బి.వి. తాటిపల్లి లో మౌళిక సదుపాయాలు, 37 లక్షలతో నిర్మించిన వంటశాల, ఇతర మరమ్మత్తులకు ప్రారంభోత్సవం 42 కోట్లతో తాటిపల్లి-మక్త్యాసారం డబల్ రోడ్డు నిర్మాణం, 17 కోట్లతో గార్లపల్లిలో హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ కలెక్టర్ పి ప్రావీణ్య త తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్స్, వివిధ శాఖల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు అనేది పేదవాడి ఆత్మ గౌరవానికి ప్రతీక

**ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు**

**10ఏళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నెరవేరుతున్న పేదవాడి కళ**

**ఇల్లు రాని వారెవ్వరు అధైర్య పడొద్దు..**

**దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం.. ఇది నిరంతర ప్రక్రియ**

**పదేండ్ల లో చెయ్యని పనులను 18 నెలల్లో చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు**

**తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్**

**ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ప్రారంభించిన ఎమ్మెల్యే**

తుంగతుర్తి, ఆగస్టు 22(ప్రజాజ్యోతి):
ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో "రోటి కపుడా ఔర్ మకాన్"అనే నినాదంతో పేద ప్రజలందరికీ గూడు నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి సొంత ఇంటి కల నెరవేరబోతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో పనుల జాతర- 2025 కార్యక్రమంలో భాగంగా ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భావన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం లబ్ధిదారులు నూతనంగా నిర్మించుకోనున్న ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గు పోసి ప్రారంభించారు . అనంతరం గుడి తండా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల నూతన గృహాల నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించారు. తొలుత మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో డి ఎం ఎఫ్ టి, సి డి ఎఫ్, సిడిపి నిధులతో నిర్మించిన ఉప-కోశాధికారి కార్యాలయాన్ని ప్రారంభించి వన మహోత్సవంలో భాగంగా అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ... ఇళ్ళు రాని వారెవ్వరూ అధైర్య పడోద్దని ఇది



నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చలేకపోయారన్నారు . పదేళ్లలో చేయ్యని పనులను 18 నెలల్లో చేస్తుంటే ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. గత ప్రభుత్వం పరిపాలించిన పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అందజేస్తూ నాయకులుగా కాకుండా సేవకులుగా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చి కల్వకుంట్ల కుటుంబం దోచుకుని దాచుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. దేశంలో ఏక కాలంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని, రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేష్ కుమార్, పంచాయతీ రాజ్ డి ఈ లింగా నాయక్, హౌసింగ్ ఏఈ పూజ శ్రీ, ఎస్ టి ఓ వెంకన్న, కార్యదర్శి రజిత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,మాజీ ఎంపిటిసి జిల్లా నాయకులు రేగటి రవి, గ్రామ మాజీ సర్పంచ్ జెసి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ మట్టి నాగలక్ష్మి కృష్ణమూర్తి, పోడేటి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా కమిటీ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి, గుడి తండా గ్రామ శాఖ అధ్యక్షుడు మానోతు వెంకన్న, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్,దాసరి శ్రీను,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, రేగటి వెంకటేష్, కలకోట్ల మల్లేష్, యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, తడకమల్ల పరుశురాం,ఆకారపు సైదులు,ఆకారపు ఎల్లయ్య, జటంగి వీర స్వాములు, నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

మొదటిపేజీ తరువాయి..

అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ పక్రియ కొనసాగుతోంది.

## సీపీఐ కార్యదర్శిగా కూనంనేని

మొదటిపేజీ తరువాయి..



కూనంనేని వరుసగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు- ఆయన పదవిలో కొనసాగనున్నారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన సాంబశివరావు పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగానూ పనిచేశారు. 1984లో కొత్తగూడెం పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కొత్తగూడెం మండల పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మండలాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ- చేసి ఓటమిపాలయ్యారు. 2009లో కొత్తగూడెం నుంచి పోటీ- చేసి.. అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి ఖమ్మం జిల్లాలో 450 కి.మీ. పాదయాత్ర నిర్వహించారు. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967